అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 243 | 14-10-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి కన్నుమూత

2 లో..

### సిఎం రేవంత్, జర్నలిస్ట్ సంఘాల సంతాపం

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి (83) కన్నుమూశారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. సోమవారం ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. 1982లో కాంగ్రెస్ తరపున ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందారు. జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ, హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగానూ లక్ష్మారెడ్డి పనిచేశారు.



## సంక్షేమహాస్టళ్లకు సత్వర చికిత్స



- హాస్టల్ వ్యవస్థలో అకౌంటబిలిటీ రావాలి
- విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఫేస్ రికగ్నేషన్
- టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు అందించే భోజనంపై క్వాలిటీ చెక్
- సంక్షేమహాస్టళ్ల పనితీరుపై అధికారులతో సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష

2 లో..

రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంట బిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు.



2 లో..

## బొగ్గు గనుల ప్రైవేటీకరణకు కుట్ర

### కొత్త విద్యుత్ విధానంపై బివి రాఘవులు

విద్యుత్ పంపిణీ సంస్థల ప్రమేయం లేకుండా కేంద్రం చట్టం చేయబోతుందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు చెప్పారు. బొగ్గు గనులను కార్పోరేట్ పరం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేటు కార్పోరేట్ సంస్థలకు, విద్యుత్ ఉత్పత్తి సంస్థల లాభాల కోసం కేంద్రం ఇలా చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై బీవీ రాఘవులు విమర్శలు గుప్పించారు.



2 లో..

## జూబ్లీహిల్స్‌లో మొదలైన నామినేషన్ల సందడి

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నిక సందడి మొదలైంది. సోమవారం నామినేషన్లకు తొలిరోజు కావడంతో ఔత్సాహిక అభ్యర్థులు నామినేషన్లు వేశారు. తొలిరోజు నామినేషన్ల పక్రియ పూర్తయ్యింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు మొదటి రోజు 10 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ వేసిన వారిలో ఇద్దరు రిజిస్టర్ పార్టీల అభ్యర్థులు ఉండగా.. 8 స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ వేశారు.



## జూబ్లీహిల్‌లో కాంగ్రెస్ గుర్తుతో మజ్లిస్ పోటీ

2 లో..

## కుటుంబానికి అండగా ఉంటాం

### ఐపిఎస్ అధికారి పూరన్ కుటుంబానికి భట్టి పరామర్శ



వార్త 2లో



## లంచం తీసుకుంటే చూస్తూ ఊరుకోం

- సివిల్ తగాదాల్లో తలదూరిస్తే కఠిన చర్యలు
- రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డిజిపి హెచ్చరిక

2 లో..



## అద్భుతంగా మేడారం అభివృద్ధి

- గడువు లోగా పనులు పూర్తి చేయాల్సిందే
- మంత్రి సీతక్కతో కలిసి మేడారం పనులపై సమీక్ష
- 70 కోట్ల కాంట్రాక్ట్ కోసం కక్కుర్తి పడే మనిషిని కాదు
- మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి వ్యాఖ్య

2

## అత్యంత అవినీతి రాష్ట్రంగా తెలంగాణ

- ఏపని చేయాలన్నా పర్సెంటేజీలు వసూళ్లు
- కాంగ్రెస్ రాకతో అభివృద్ధి వెనక్కి
- ఉప ఎన్నికలో జూబ్లీహిల్స్ సురుకు తగలాలి
- పార్టీ కార్యకర్తల భేటీలో హరీష్ రావు



6

## జూబ్లీహిల్స్‌లో 200 నామినేషన్లు వేస్తున్నాం

### తెలంగాణ మాల సంఘాల జేఏసీ ప్రకటన

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం జిల్లాల వారీగా 200 మంది మాలలు నామినేషన్లు వేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలంగాణ మాల సంఘాల జేఏసీ ప్రకటించింది. రాష్ట్రంలో ఆరు నెలలుగా జరిగిన ఉద్యోగ నియామకాల్లో ఎస్సీల్లోని 58 కులాలకు తీరని అన్యాయం జరిగిందని పేర్కొంది. కాంగ్రెస్‌ను ఓడించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు జేఏసీ ఛైర్మన్ మందాల భాస్కర్, అధ్యక్షుడు చెరుకు రాంచందర్ పేర్కొన్నారు. సోమవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. 'ఎంపెరికల్ డేటా తీసుకుని, అన్ని వర్గాలతో చర్చించి వర్గీకరణ చేస్తామన్నారు. అవేవీ చేయకుండానే వర్గీకరణ చేసి 58 కులాల గొంతు కోశారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం అని జేఏసీ నేతలు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి కన్నుమూత

## సిఎం రేవంత్, జర్నలిస్ట్ సంఘాల సంతాపం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి (83) కన్నుమూశారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. సోమవారం ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. 1982లో కాంగ్రెస్ తరపున ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందారు. జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ, హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగానూ లక్ష్మారెడ్డి పనిచేశారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నగరంలోని మహా ప్రస్థానంలో మధ్యాహ్నం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయని కుటుంబసభ్యులు తెలిపారు. ఈయన కాంగ్రెస్ లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏపీసీసీ ప్రతినిధి, గ్రీవెన్స్ సెల్ ఛైర్మన్‌తో పాటు పలు కీలక బాధ్యతలను లక్ష్మారెడ్డి నిర్వర్తించారు. 1999, 2014లో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి ఓటమి పాలయ్యారు.జర్నలిజం పట్ల మక్కువతో లక్ష్మారెడ్డి 1980లో స్థానిక వార్తా సంస్థ ఎన్ఎస్ఎస్ మొదలుపెట్టారు. జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, ప్రెస్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడిగా కూడా ఆయన సేవలందించారు. ఉమ్మడి ఏపీలో మంత్రిగా పనిచేపిన కొండా వెంకట రంగారెడ్డి మనవడు లక్ష్మారెడ్డి కావడం గమనార్హం. ఆయన మరణ వార్త తెలిసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రాజకీయ నేతలు సంతాపం ప్రకటించారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మా రెడ్డి మృతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఎన్ఎస్ఎస్ వార్తా ఏజెన్సీ స్థాపకుడిగా, ఎమ్మెల్యేగా, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రెసిడెంట్ గా ఆయన సేవలందించారని కొనియాడారు. లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులకు సీఎం సానుభూతి తెలియజేశారు. లక్ష్మారెడ్డి మృతిపట్ల ప్రెస్ అకడామ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ అమర్, ఆర్ఎన్ఎ న్యూస్ ఏజెన్సీ ఎడిటర్ రఘు అవ్వారు, జర్నలిస్ట్ సంఘాల నేతలు నరేందర్ రెడ్డి, విరాహత్ అలీ తదితరులు సంతాపం ప్రకటించారు.

# బొగ్గు గనుల ప్రైవేటీకరణకు కుట్ర

## కొత్త విద్యుత్ విధానంపై బివి రాఘవులు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

విద్యుత్ పంపిణీ సంస్థల ప్రమేయం లేకుండా కేంద్రం చట్టం చేయబోతుందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు చెప్పారు. బొగ్గు గనులను కార్పోరేట్ పరం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేటు కార్పోరేట్ సంస్థలకు, విద్యుత్ ఉత్పత్తి సంస్థల లాభాల కోసం కేంద్రం ఇలా చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై బీవీ రాఘవులు విమర్శలు గుప్పించారు. విద్యుత్ చట్ట సవరణ ప్రతిపానను కేంద్ర ప్రభుత్వం ఈ నెల 9న చేసిందని తెలిపారు. దీనిపై నెల రోజుల పాటు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనుందని పేర్కొన్నారు. గతం కంటే దుర్మార్గమైన అంశాలు ఇందులో ఉన్నాయని ఆరోపించారు. వినియోగదారుల, కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన ఈ విధానం ద్వారా అదానీ కంపెనీలకు అధిక లాభం కలగనుందని బీవీ రాఘవులు ఆరోపించారు. విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. దీని ద్వారా రైతాంగానికి, ఉచిత గృహ విద్యుత్ పొందుతున్న వారందరికీ తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేయడం.. అదానీ కంపెనీలకు మేలు చేసేందుకు చేసిందే అని విమర్శించారు. జూలై 25న సీఎం రేవంత్ రెడ్డి ఒక ప్రకటన చేశారని గుర్తుచేశారు. మూడవ విద్యుత్ పంపిణీ సంస్థ ఏర్పాటు చేస్తామని అన్నారని చెప్పారు.

# లంచం తీసుకుంటే చూస్తూ ఊరుకోం

## సివిల్ తగాదాల్లో తలదూరిస్తే కఠిన చర్యలు

## రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డిజిపి హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

పోలీసులు లంచగొండులుగా మారినా, సివిల్ తగాదాల్లో తలదూర్చిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరిచారు. పోలీస్ స్టేషన్‌లలో సివిల్ వివాదాలకు తావు లేదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. సివిల్ వివాదాల కోసం సివిల్ కోర్టులు ఉన్నాయని వివరించారు. పోలీస్ స్టేషన్ అడ్డాగా సివిల్ పంచాయితీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డీజీపీ శివధర్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలని డీజీపీ ప్రస్తావించారు. యూనిఫాం, అవినీతి ఒకే దగ్గర ఉండవని తేల్చిచెప్పారు. ఒక్క పోలీస్ అధికారి అయినా లంచం తీసుకుంటే డిపార్ట్‌మెంట్ మొత్తానికి చెడ్డ పేరు వస్తుందని చెప్పుకొచ్చారు. డిపార్ట్‌మెంట్‌లో లంచం తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజల భద్రత పోలీసు ప్రధాన బాధ్యత అని ఉద్ఘాటించారు. పోలీస్ సిబ్బంది వెల్ఫేర్ తన వ్యక్తిగత ప్రయారిటీ అని చెప్పు కొచ్చారు. ఫెయిర్ అండ్ ఫ్రెండ్లీ, ప్రొఫెషనల్ పోలీసింగ్ తన ఫిలాసఫీ అని నొక్కిచెప్పారు డీజీపీ శివధర్ రెడ్డి. కేసుల విషయంలో బేసిక్ పోలీసింగ్‌తో పాటు టెక్నాలజీని వాడాలని సూచించారు. పేద ప్రజలు ఆపదలో ఉంటే పోలీసులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆపదలో ఆదుకున్న వాళ్లని పేదలు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో మొదలైన నామినేషన్ల సందడి

## తొలిరోజు పదిమంది నామినేషన్లు దాఖలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నిక సందడి మొదలైంది. సోమవారం నామినేషన్లకు తొలిరోజు కావడంతో ఔత్సాహిక అభ్యర్థులు నామినేషన్లు వేశారు. తొలిరోజు నామినేషన్ల పక్రియ పూర్తయ్యింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు మొదటి రోజు 10 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ వేసిన వారిలో ఇద్దరు రిజిస్టర్ పార్టీల అభ్యర్థులు ఉండగా.. 8 స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ వేశారు. తెలంగాణా పునర్నిర్మాణ సమితి తరపున పూస శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేయగా.. నవతరం పార్టీ నుంచి అర్వపల్లి శ్రీనివాస రావు నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా సిలివేరు శ్రీకాంత్, పెసరకాయల పరీక్షిత్ రెడ్డి, చలిక చంద్ర శేఖర్, సపవత్ సుమన్, వేముల విక్రమ్ రెడ్డి, ఇబ్రహీం ఖాన్ తో పాటు మరో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. షెడ్యూల్ ప్రకారం టర్నింగ్ అధికారి సోమవారం నోటిఫికేషన్ రిలీజ్ చేశారు. షేక్ పేట్ ఎమ్మార్వో ఆఫీసులో నామినేషన్ల స్వీకరణ పక్రియ కూడా ప్రారంభం అయ్యింది. అక్టోబర్ 21వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. 22వ తేదీన దాఖలైన నామినేషన్ పరిశీలన ఉంటుంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక కోసం నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయిన రోజు సోమవారం ఫస్ట్ నామినేషన్ దాఖలు అయ్యింది. సిలివేరు శ్రీకాంత్ అనే వ్యక్తి రెండు సెట్ల నామినేషన్ పత్రాల దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నాడు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు సిలివేరు శ్రీకాంత్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్. బీఆర్ఎస్ పార్టీ నుంచి మాగంటి సునీత పోటీ చేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి ఎవరు అనేది ఇంకా ఫైనల్ కాలేదు. సిట్టింగ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక జరుగుతుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గోపీనాథ్ భార్య సునీత బరిలోకి దిగుతున్నారు.

# సంక్షేమహాస్టళ్లకు సత్వర చికిత్స

## హాస్టల్ వ్యవస్థలో అకౌంటబిలిటీ రావాలి

## విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఫేస్ రికగ్నేషన్

## టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు అందించే భోజనంపై క్వాలిటీ చెక్

## సంక్షేమహాస్టళ్ల పనితీరుపై అధికారులతో సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష





హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారుల తో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ విభాగాల పనితీరు, పథకాల అమలుపై ఈ సమావేశంలో చర్చించారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని.. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని తెలిపారు. మౌలిక వసతులకు సంబంధించి ప్రతీ హాస్టల్‌లో పరిస్థితులపై పూర్తిస్థాయి డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని.. ఇందుకు అవసరమైన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు సీఎం. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలన్నారు. ఇందుకు సంబంధించి ఏరియలవారీగా హాస్టళ్లను సమీపంలో ఉన్న మెడికల్ కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌తో లింక్ చేయాలని ఆదేశించారు. తరచూ హాస్టళ్లను సందర్శించి హెల్త్ చెకప్స్ చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి.. ప్రతీ నెలా గ్రీన్ ఛానల్‌లో నిధులు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం కనిపించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి హాస్టల్‌లో మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయి డేటాను సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలని, హాస్టళ్లను సమీపంలోని వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శించి ఆరోగ్య తనిఖీలు చేయాలని దిశానిర్దేశర చేశారు.

# కుటుంబానికి అండగా ఉంటాం

## ఐపిఎస్ అధికారి పూరన్ కుటుంబానికి భట్టి పరామర్శ







న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

చండీఘడ్‌లో ఆత్మహత్య చేసుకున్న దళిత ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం పరామర్శించారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఐపీఎస్ అధికారి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం పూరన్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్, కుటుంబ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డితో భట్టి ఫోన్‌లో మాట్లాడించారు. సీఎం రేవంత్ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారని.. పూరన్ కుమార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారని ఈ సందర్భండి భట్టి విక్రమార్క తెలిపారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను పరామర్శించడానికి వచ్చిన హర్యానా చీఫ్ సెక్రటరీ అనురాగ్ రస్తోగితో డిప్యూటీ సీఎం విక్రమార్క మాట్లాడారు. ఈ ఘటనకు సంబంధించి సూసైడ్ నోట్ ఆధారంగా ఎంత పెద్ద వాళ్ళు ఉన్నా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించి పూరన్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

# జూబ్లీహిల్‌లో కాంగ్రెస్ గుర్తుతో మజ్లిస్ పోటీ

## బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరును ప్రజలు గుర్తించారు

## బిజెపికే గెలుపు అవకాశాల ఉన్నాయి

## నేడు అభ్యర్థిని ప్రకటిస్తామన్న రామచంద్రరావు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఇందుకు సంబంధించి ప్రధాన పార్టీలు వారి అభ్యర్థుల ఖరారుపై సన్నాహాలు మరింత దూకుడును పెంచాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ.. అనేక మంది విద్యావంతులు, మేధావులు బీజేపీలో చేరుతున్నారని.. మంగళవారం నాటికి జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిని ప్రకటిస్తామన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు .అక్కడ కాంగ్రెస్ పోటీ చేస్తుందా, లేక మజ్లిస్ పోటీ చేస్తుందా అనేది ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. ప్రస్తుతం మజ్లిస్ అభ్యర్థి కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేస్తున్నాడు. హస్తం గుర్తుతోనే పతంగిని ఎగరేస్తున్నారు. ఇది జూబ్లీహిల్స్ ప్రజలను మోసం చేయడమే అని అన్నారు. ఇకపోతే, జూబ్లీహిల్స్‌ను ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని.. అక్కడ ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా లేదన్నారు. ఇంకా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని.. అవన్నీ 420 కేసులే అన్నారు. బీజేపీనే గెలిపించాలని ప్రజలను కోరుతున్నామని ఆయన అన్నారు. నిజమైన ప్రతిపక్షంగా మేమే కాంగ్రెస్‌ను నిలదీస్తాం అని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, బిఆర్ఎస్ పార్టీలో గెలిచినవాళ్లు ఆ పార్టీలో ఉంటారో లేదో తెలియదన్నారు. చివరికి వాళ్లు పార్టీ మారక తప్పదని.. పార్లమెంట్ ఎన్నికలలో మరో పార్టీ నుండి బి ఫార్మ్ తీసుకుని పోటీ చేసే పరిస్థితి వస్తుందని అన్నారు. జూబ్లీహిల్స్ లో బీజేపీ గెలుస్తుందనే నమ్మకం మాకు ఉందని ధీమా వ్యక్తం చేశారు.ఉప ఎన్నికలో కాంగ్రెస్ పోటీ చేస్తోందా?మజ్లిస్ పోటీ చేస్తోందా? అని భాజపా ప్రశ్నించారు. కాంగ్రెస్ గుర్తుపై మజ్లిస్ అభ్యర్థి పోటీ చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గతంలో మజ్లిస్ నుంచి పోటీ చేశారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మజ్లిస్ అధినేతను ఆయన కలిశారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పాలనను జూబ్లీహిల్స్ ప్రజలు చూశారు. ఈ రెండు పార్టీలు నగరాన్ని అధ్వానంగా తయారు చేశాయి. విశ్వనగరం చేస్తామన్న భారత రాష్ట్ర సమితి.. విషాద నగరంగా మార్చింది. జూబ్లీహిల్స్ ప్రజలు భాజపాను ఆదరించాలి. నియోజకవర్గంలోని మేధావులు, సినీ ప్రముఖులు మా పార్టీకి ఓటు వేస్తారని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.

# అద్భుతంగా మేడారం అభివృద్ధి

## గడువు లోగా పనులు పూర్తి చేయాల్సిందే

## మంత్రి సీతక్కతో కలసి మేడారం పనులపై సమీక్ష

## 70 కోట్ల కాంట్రాక్ట్ కోసం కక్కుర్తి పడే మనిషిని కాదు

## మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి వ్యాఖ్య

ములుగు, అక్షరకలం ప్రతినిధి

మేడారం అభివృద్ధికి రూ.212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని సూచించారు. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటాం. కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ.101 కోట్లు కేటాయించామన్నారు. ఎంత ఖర్చయినా సరే.. మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు. మేడారం అభివృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. మేడారం గద్దెల ప్రాంగణ పునర్నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రత, రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆధునీకరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు మంత్రి. 90 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అన్నారు. రాతి కట్టడాలకు కావల్సిన గ్రానైట్ పొరుగు రాష్ట్రాల నుండి తెప్పిస్తున్నట్లు చెప్పారు. శాశ్వత ప్రతిపాదకన పనులు చేస్తున్నామని అన్నారు.ఆదివాసీల ఆచార సంప్రదాయాలకు విఘాతం కలుగకుండా నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. గత జాతరకు కోటిమంది భక్తులు హాజరయ్యారని.. ఈసారి భక్తుల సంఖ్య డబుల్ అవుతుందని అంచనాలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇక ఇటీవల తనపై వచ్చిన విమర్శలపై కూడా మంత్రి పొంగులేటి స్పందించారు. నేను ఏంటో అందరికీ తెలుసు. రూ.70 కోట్ల కాంట్రాక్టు కోసం తాపత్రయపడే అవసరం లేదు. నాపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మబుద్ధి కావడం లేదు. నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏం ఉంది. సీతక్క, సురేఖ ఇద్దరూ సమ్మక్క-సారక్కలాగ పనిచేస్తున్నారని పొంగులేటి అన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనపై మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు చేశారని అనుకోవటం లేదని అన్నారు. తనపై ఫిర్యాదు చేయటానికి ఏముంటుందని అన్నారు. రూ.70 కోట్ల కాంట్రాక్ట్ కోసం తాపత్రయ పడే అంత అవసరం తనకు లేదన్నారు. అయితే తన శాఖలో, వరంగల్ జిల్లా రాజకీయాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెత్తనం చేస్తున్నారని, ఆయన జోక్యం మితిమీరుతోందని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి శనివారం కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని మంత్రి పీఆర్ఓ మీడియాకు ఒక ప్రకటనలో తెలిపిన విషయం తెలిసిందే.

# టిడిపిలో చేరిన ఎమ్మిగనూరు వైసిపి మండల నేతలు

## కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి

**కర్నూలు,**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. గోనెగొండ్ల మండలం వైసీపీ మండల ఉపాధ్యక్షులు రమణి కుమారి వైసీపీ పార్టీకి రాజీనామా చేశారు. ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అధికార కూటమి పథకాలకు ఆకర్షతులై తన అనుచరులతో కలిసి టీడీపీ పార్టీలో చేరారు. రమణి కుమారితో పాటు 200 మంది కార్యకర్తలు వైసీపీకి గుడ్‌బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు. రమణి కుమారితో పాటు మిగిలిన వారందరికీ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సాధారణ ఎన్నికల్లో కేవలం 11 సీట్లతో ఘోర పరాజయం పాలైన వైసీపీకి.. ఆ తరువాత నేతల రాజీనామాలతో జగన్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న పరిస్థితి. ఇప్పటికే పలువురు ముఖ్య నేతలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు వైసీపీని వీడి వేరే పార్టీల్లోకి వెళ్లిపోయారు. జగన్‌కు అత్యంత సన్నిహితులు కూడా పార్టీకి గుడ్ బై చెప్పేయడంతో పార్టీ భవిష్యత్ ఏంటనే ప్రశ్నలు మొదలువుతున్నాయి. జగన్‌కు అత్యంత దగ్గరి బంధువైన బాలినేని శ్రీనివాస్ రెడ్డి, మోపిదేవి వెంకటరమణ, ఎంపీలు బీద మస్తాన్ రావు, ఆర్. కృష్ణయ్య వీరంతా వైసీపీకి రాజీనామా చేసి వివిధ పార్టీల్లో చేరిపోయారు. అంతేకాకుండా వైఎస్ కుటుంబంతో అత్యంత నమ్మకస్తుడుగా ఉన్న విజయసాయి రెడ్డి కూడా వైసీపీకి రాజీనామా చేయడం ఆ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బే అని చెప్పుకోవాలి.

# అమల్లోకి గాజా ఒప్పందం

## బందీలను విడిచి పెట్టిన హమాస్

## తొలివిడతలో ఏడుగురిని రెడ్‌క్రాస్‌కు అప్పగింత

**న్యూఢిల్లీ,**



గాజా శాంతి ఒప్పందం ప్రక్రియ మొదలయ్యింది. బందీల విడుదలను ప్రారంభించాయి. ఈ క్రమంలో దాదాపు రెండేళ్లుగా హమాస్ చెరలో బందీలుగా ఉన్న వారికి సోమవారం విముక్తి లభించింది. తొలి దశలో భాగంగా ఏడుగురు బందీలను రెడ్‌క్రాస్‌కు హమాస్ అప్పగించింది. ఖాన్ యూనిస్ నుంచి వారిని తీసుకుని రెడ్‌క్రాస్ వాహనశ్రేణి ఇజ్రాయెల్‌కు బయల్దేరింది. బందీలు విడుదల వడంతో వారి కుటుంబసభ్యులు, శ్రేయాభిలాషుల్లో సంతోషం నెలకొంది. మిగతా బందీలను కూడా హమాస్ విడిచిపెట్టనుంది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ కూడా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళిక తొలిదశలో భాగంగా ఇజ్రాయెల్, హమాస్ ఇటీవల కాల్పుల విరమణకు అంగీకరించిన సంగతి తెలిసిందే. శుక్రవారం నుంచే ఈ ఒప్పందం అమల్లోకి రాగా.. బందీల విడుదల నేడు ప్రారంభమైంది. ఒప్పందం కింద తమ వద్ద ఉన్న 48 మంది బందీలను హమాస్ విడిచిపెట్టనుంది. అయితే, ఇందులో 20 మందే సజీవంగా ఉన్నారు. వీరిని గాజాలోని మూడు ప్రాంతాల్లో హమాస్ విడుదల చేయనుంది. ఇందుకు ప్రతిగా 2వేల మందికి పైగా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసేందుకు ఇజ్రాయెల్ అంగీకరించింది. . ఈ విడుదల కార్యక్రమం ముగిసిన తర్వాత ట్రంప్ శాంతి ప్రణాళికలో రెండో దశపై చర్చలు ప్రారంభమవుతాయి. ఇందులో హమాస్ ఆయుధాలను త్యజించడం.. గాజా నుంచి ఇజ్రాయెల్ దళాల ఉపసంహరణ ప్రధాన అంశాలు. ఈ చర్చలకు అమెరికా, ఈజిప్ట్, ఖతార్ మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో కీలక పాత్ర పోషించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోమవారం ఇజ్రాయెల్, ఈజిప్టులలో పర్యటించనున్నారు. తొలుత ఆయన జెరూసలెంలో ఇజ్రాయెల్ పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిస్తారు. బందీల కుటుంబసభ్యులను కలుస్తారు. అక్కడి నుంచి ఈజిప్టు వెళతారు. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై దాడి చేసి 1200 మందిని హత్య చేసి, 251 మందిని హమాస్ అపహరించిన సంగతి తెలిసిందే. వారిలో కొంతమందిని గతంలో విడుదల చేసింది. కొందరిని ఇజ్రాయెల్ సైన్యం రక్షించింది. మరికొంతమంది ప్రాణాలు కోల్పోయారు. మిగిలినవారిని హమాస్ ఇప్పుడు విడిచిపెడుతోంది.

# ప్రపంచంలోనే అద్భుత నగరిగా అమరావతి

## భవిష్యత్ తరాలకు ఆదర్శంగా రాజధాని

## రాజధాని రైతుల త్యాగాన్ని మరువలేం

## వారు పడ్డ కష్టాలన్నీ గుర్తున్నాయి

## వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత మాదే

## సిఆర్‌డిఎ కార్యాలయ ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు



**అమరావతి,**

దేశంలోనే కాకుండా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా



అత్యద్భుత నరగంగా అమరావతి రాజధాని నిర్మాణం కాబోతున్నదని సిఎం చంద్రబాబు అన్నారు. దేవతల రాజధాని అమరావతి ఎలా ఉంటుందో కానీ, మన రాజధాని అమరావతి అంతకుమించి ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇది కేవలం రాజధాని మాత్రమే కాదని, మనభవిష్యత్ ఆశలకు తార్కాణంగా ఉంటుందన్నారు. అలాగే రాజధాని అమరావతి ప్రాంత రైతుల త్యాగాలను ఎప్పటికీ మరువనని సీఎం చంద్రబాబు అన్నారు. భూములు ఇచ్చిన రైతుల అవస్థలు చూశానని.. రోడ్డెక్కి ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. రాజధాని ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అమరావతిలో సీఆర్డీఏ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడారు. ఇవాళ చాలా ఆనందంగా ఉంది. మొదటిగా సీఆర్డీఏ భవనం ప్రారంభమైంది. తొలిసారి ల్యాండ్ పూలింగ్ కింద భూమిలిచ్చిన చరిత్ర అమరావతి రైతులది. రాబోయే రోజుల్లో ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు వస్తాయి. రాష్ట్ర విభజన జరిగినప్పుడు రాజధాని కూడా లేని పరిస్థితిలో విభజన జరిగింది. రాజధాని ఎక్కడో చెప్పకుండా అప్పటి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన చేసింది. రాష్ట్ర భవిష్యత్తుకు ఉపయోగపడేలా.. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా నిర్మించాలని ఆనాడు నిర్ణయం తీసుకున్నాం. విజయవాడ-గుంటూరు మధ్యలో రాజధాని ఉంటే బాగుంటుందని నిర్ణయించాం. అప్పటికే ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ తయారు చేశాం. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. ప్రపంచ చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో భూసమీకరణ జరిగింది ఒక్క అమరావతిలోనే. గతంలో హైటెక్ సిటీ నిర్మించినప్పుడు నా విజన్ చెబితే అవహేళన చేశారు. హైదరాబాద్‌లో 5 వేల ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మించాం. ఎయిర్‌పోర్టుకు భూమి ఇవ్వాలని ఆనాడు కోరితే రైతులు వెంటనే ఇచ్చారు. అక్కడ భూములు కొన్నవారు బ్రహ్మాండంగా బాగుపడ్డారని చంద్రబాబు అన్నారు. ఇప్పుడు ఇక్కడి రైతులు కూడా బాగుపడతారని హామీ ఇస్తున్నానని అన్నారు. రాజధాని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ముగ్గురికి చంద్రబాబు బాధ్యతలు అప్పగించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌కు అప్పగిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఏ సమస్య ఉన్నా ఈ ముగ్గురు నేతలతో చెప్పి పరిష్కరించుకోవాలని సూచించారు. నేతలు సైతం తరచూ రైతులతో సమావేశాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రాజధాని లేకుండా రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాజధాని ఎక్కడ పెట్టాలో నిర్ణయించడానికి నాడు కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారని.. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారని అన్నారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టిందని విమర్శించారు. రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని ఇక్కడ ఏర్పాటు చేశామని చెప్పారు. బెస్ట్ రాజధాని నిర్మిస్తున్నామని... గ్రీన్ ఫీల్డ్ రాజధాని నిర్మిస్తున్నామని వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి భూమి కావాలని.. ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారని అన్నారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించామని.. భూమి కోసం ఎదురు చూస్తున్న సమయంలో అమరావతి రైతులు తనకు దారి చూపారని సీఎం వెల్లడించారు. రైతులు ఐదు సంవత్సరాలు ఇబ్బందులు పడ్డారని.. రాజధాని వేశ్యల ప్రాంతమని మాట్లాడారని.. ఎడారి, స్మశానం అన్నారని మండిపడ్డారు. ఇంత మంచి ప్రాంతం ఎక్కడా ఉండదన్నారు. 30, 40 లక్షల ఎకరాలు సాగు చేసే నది కృష్ణా నది ఇక్కడ పారుతోందని, ప్రపంచంలో ఎక్కడా లేని సిటీ అమరావతి అని తెలిపారు. ఇక్కడ గ్రీనరీ అద్భుతంగా వస్తుందని.. ఇక్కడ బ్లూ , గ్రీన్ సిటీగా అమరావతి ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో జరిగిన తప్పుకు మీరు, నేను, రాష్ట్ర ప్రజలు ఎంత అనుభవించారో చూశారు. ఇకపై ఎన్‌డీఏ ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి. అమరావతి కన్నా విశాఖ ముందుకు వెళుతోంది. అమరావతికి శంకుస్థాపన సమయంలో పవిత్ర ప్రాంతాల నుంచి మట్టి నీరు తెచ్చారు. పార్లమెంట్ మట్టి, యమునా నది నీటిని ప్రధాని తెచ్చారు. అందుకే అమరావతి నిలిచింది. రైతులను నేను మరిచిపోను.. మరిచిపోతే త్యాగాన్ని మరిచిపోయినట్టే' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి నిర్మాణంతో ఆదాయం సృష్టిస్తుందన్నారు. హైదరాబాద్ ఇప్పుడు తెలంగాణకు 70శాతం ఆదాయాన్ని సమకూరుస్తోందని అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశాఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.









# టూరిజం కారిడార్‌పై సీఎం చంద్రబాబు ఫోకస్

ప్రధాని రాక ఏర్పాట్లను పరిశీలించి మంత్రి భరత్

**కర్నూల్,**

టూరిజం కారిడార్‌పై సీఎం చంద్రబాబు ఫోకస్ పెట్టారని మంత్రి టీజీ భరత్ తెలిపారు. అనంతపూర్, కర్నూలు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. శ్రీశైలంలో ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణం కానుందని చెప్పారు. ప్రధాని మోదీ వస్తున్నందున చాలా అంచనాలు ఉన్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. నాటి రాజధాని కర్నూలుపై ప్రధాని మోదీకి అవగాహన ఉంటుందని చెప్పారు. కర్నూలుకి మోదీ వరం ఇస్తారని తాను ఆశిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు చాలా మేలు జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ పర్యటనను ప్రజలు విజయవంతం చేయాలని మంత్రి టీజీ భరత్ కోరారు. ప్రధాని మోదీ రాక కోసం కూటమి ప్రభుత్వం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ప్రధాని సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కడపలో మహానాడు.. అనంతపురంలో సూపర్ సిక్స్ సభలు సక్సెస్ అయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. కర్నూలును డ్రోన్ హబ్‌గా కూటమి ప్రభుత్వం మార్చనుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమాంతర అభివృద్ధి జరగాలన్నదే సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని వివరించారు. కూటమి సర్కారు అన్ని జిల్లాల అభివృద్ధికి కృషి చేస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. వీరంతా ప్రధాని రాక సందర్భంగా ఏర్పాట్లు పరిశీలించారు. 16న ప్రధాని పర్యటించే ప్రాంతాలను పరిశీలించి, అధికారులతో సమీక్షించారు.


**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము**
రెవెన్యూ (భూ సేకరణ) శాఖ
జిల్లా కలెక్టర్, జనగాం గారి రూఢీ ప్రకటన
ఫారం - VII

(చట్టం 30/2013 ) లోని సెక్షన్ 19 (1) లోని సబ్ రూల్ 1 రూల్ 25 ప్రకారం)

యస్.డి.సి. ఫైల్ నెం. బి/17-2/2023 తేది: 25.08.2025
కలెక్టర్, ఫైల్ నెం. జి2/515/2023 తేది: 06.09.2025
గెజిట్ నెం.జెఎన్/ఎల్ఎ/35/2025 తేది: 29.09.2025

జిల్లా కలెక్టర్, జనగాం జిల్లా జాఫర్‌గడ్ మండలము తిమ్మాపూర్ గ్రామ పరిధిలో ఈ దిగువ షెడ్యూల్‌లో నిర్దిష్ట పరిచిన విస్తీర్ణం ఎ. 0.14 గుంటలు గల భూమి ప్రజా ప్రయోజనాలకై అనగా వ్యవసాయ భూములకు సాగు నీరు అందించుటకు గాను దేవాదుల ప్రాజెక్టులో (జె.సి.ఆర్.జి.ఎల్.ఐ.పి) భాగంగా యూ.టి @ కి.మీ. 14.235 నష్కల్ మెయిన్ కెనాల్ నిర్మాణ నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము, జిల్లా కలెక్టర్, జనగాం జిల్లా గారి ద్వార భూసేకరణ చట్టం 30/2013 ప్రకారము భూమిని సేకరించుటకు నిర్ణయించినారు.

కావున పైన తెలిపిన యూ.టి @ కి.మీ. 14.235 నష్కల్ మెయిన్ కెనాల్ నిర్మాణ నిమిత్తం జనగాం జిల్లా జాఫర్ గడ్ మండలములోని తిమ్మాపూర్ గ్రామములో భూమిని సేకరించుటకు రూఢి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

**అనుబంధము**

**యూ.టి. @ కి.మీ. 14.235 నష్కల్ మెయిన్ కెనాల్**

గ్రామం: తిమ్మాపూర్ మండలం: జాఫర్‌గడ్ జిల్లా : జనగాం

| క్రమ సంఖ్య | సర్వే నెం | టైటిల్ రకం | భూమి రకం మెట్ట/తరి | భూ సేకరణ చేయు విస్తీర్ణము | పట్టాదారు/ అనుభవదారు | రికార్డు ప్రకారం పట్టాదారు పేరు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 226 | పట్టా | ఖుష్కి | 0.08 | కోల రవీందర్ తండ్రి కొమరయ్య<br>ఎర్ర రాజయ్య తండ్రి వుల్లయ్య<br>ఒక్కం స్వామి తండ్రి వుల్లయ్య | కోల రవీందర్ తండ్రి కొమరయ్య |
| 2 | 227 | పట్టా | ఖుష్కి | 0.06 | ఒక్కం స్వామి తండ్రి వుల్లయ్య<br>సులుగూరు బచ్చయ్య తండ్రి అయిలయ్య | |
| | | | మొత్తం | 0.14 | | |

**వృక్షములు/నిర్మాణములు**

| క్రమ | సర్వే | భూసేకరణ | పట్టాదారు/ అనుభవదారు | వృక్షములు | నిర్మాణములు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| లేవు | | | | | | |

సెక్షన్ (15) చట్టం 30/2013 క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరములను పరిశీలించిన పిదప ఇట్టి రూఢి ప్రకటన (డిక్లరేషన్) జారిచేయనైనది. ఇట్టి ప్రాజెక్ట్ నిర్మాణ భూసేకరణ ద్వారా ఏ ఒక్క కుటుంబం కూడా నిర్వాసితులు కావడం లేదు.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగాములలో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ, పునరుపాధి మరియు పునరావాసం, యూనిట్ - 2 నీటి పారుదల శాఖా జనగాం వారి కార్యలయం లో భూసేకరణకు సంబంధించిన భూముల ప్లానును కార్యాలయ పని దినములలో తనిఖీ చేసుకోవచ్చును.

ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), భూసేకరణ, యల్.ఏ.ఆర్ & ఆర్ యూనిట్ -2, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం జిల్లా.
అదనపు కలెక్టర్, జనగాం
జిల్లా కలెక్టర్, జనగాం

DIPR RO 707/LA/PP-Publicasion/2025-26

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# చేపలను మింగుతున్న కాలుష్యం !

పరిశ్రమల కాలుష్యం నదులను, చెరువులను, చివరకు సముద్రాన్ని కూడా కలుషితం చేస్తోంది. మన జీవితాలు ఏమయితేనేమీ అన్న ధోరణిలో పరిశ్రమల యజమానులు కాలుష్యాన్ని విచ్చలవిడిగా వెదజల్లుతున్నారు. ఒకప్పుడు పటాన్ చెరువు కాలుష్యంపే ఏళ్లగా పోరాటాలు జరిగాయి. తరవాత ఎల్‌బినగర్ సిరిస్ కంపెనీ కాలుష్యంపైనా పోరాటాలు సాగాయి. హుస్సేన్ సాగర్ కాలుష్యం అలాగే ఉండిపోయింది. కొబ్బరినీళ్లలా హుస్సేన్ సాగర్ నీళ్లను చేస్తానన్న కెసిఆర్ కూడా పట్టించుకోలేదు. ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరించినా అడుగులు పడడం లేదు. ఇప్పుడు ఉప్పాడ కాలుష్యం పై మత్స్యకారులు పోరాటం చేస్తున్నారు. దీనిపై డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ గట్టిగానే స్పందించారు. అయితే ఆయన పట్టుదల ఎంతవరకు అన్నది తేలాల్సి ఉంది. పట్టుదలతో కాలుష్యాన్ని అరికట్టగలిగితే చిరస్థాయిగా నిలిచిపోతారు. సముద్రాన్ని కాపాడుకున్నవారం అవుతాం. అలాగే విశాఖలో సముద్రజలాల కాలుష్యం కూడా ఇంతకుమించి ఉంది. వీటిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై కాలుష్య నియతం÷-రణ అధికారులతో పవన్ కళ్యాణ్ చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట..మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కళ్యాణ్ తెలుసు కున్నారు. దీనిపై ఎలాంటి అడుగులు వేస్తారన్నది ఇప్పుడు అందరి దృష్టి ఉంది.

నిజానికి ఉప్పాడ తీరంలో ఉంటున్న వారంతా సముద్రాన్నే నమ్ముకుని చేపల వేట ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్న మత్స్యకారులు. ఏళ్ల తరబడి వేటే ఆధారంగా జీవిస్తున్నారు. వీరి ఉపాధికి ఫార్మా కంపెనీలు గండి కొడుతున్నాయి. ఈ పరిశ్రమల వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడంతో చేపల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడుతోంది. కాకినాడ జిల్లా కెవిఎస్‌ఇజడ్ పరిధిలో లైఫిజ్, అరబిందో ఫార్మా కంపెనీల



నుంచి వచ్చే వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెట్టేందుకు యు.కొత్తపల్లి మండలంలో కోనపాపపేట, తొండంగి మండలం పెరుమల్లపురం మధ్యలో మూడు కిలోమీటర్ల పొడవున భారీ పైపు లైన్‌ను రెండేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. దీనిద్వారా ఫార్మా వ్యర్థాలు, విషపూరిత జలాలను శుద్ధి చేయకుండా సముద్రంలోకి నేరుగా విడుదల చేస్తున్నారు. అరబిందో పరిశ్రమ నుంచి కూడా భారీ పైపులైను ద్వారా వ్యర్థాలను సముద్రంలోకి విడిచి పెడుతున్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం చేపల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. నిర్వహణ ఖర్చులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ఫార్మా కంపెనీలు, తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్న హేచరీల ద్వారా రసాయనిక జలాలు, ఇతర వ్యర్థాలు సముద్రంలోకి వదిలేస్తున్నారు. దీనివల్ల చేపలు దూరంగా వెళ్లిపోయాయి. కొన్ని చేపలు చనిపోతున్నాయి. పరిశ్రమల కాలుష్యంపై వైసిపి హయాం నుంచీ పోరాటం చేస్తున్నారు.. ఎవరూ పట్టించుకోవట్లేదు. ప్రభుత్వం మారిన తర్వాతైనా న్యాయం జరుగుతుందని ఆశించారు. వ్యర్థాలను శుద్ధి చేసిన తర్వాతే వ్యర్థాలను సముద్రంలోకి వదలాలని కోరుతున్నారు. యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ నుంచి తొండంగి మండలం అద్దారిపేట వరకు సుమారు 32 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉంది. ఈ రెండు మండలాల్లో 18 గ్రామాలకు చెందిన దాదాపు 50 వేల మంది మత్స్యకారులు చేపల వేటే ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. ఫార్మా కంపెనీల వ్యర్థాల వల్ల చేపలు చనిపోతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. మూడేళ్ల నుంచి చేపల ఉత్పత్తి తగ్గిపోయిం దని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో చిన్నబోటుపై వేటకు వెళ్తే రోజుకు రూ.5 వేల నుంచి రూ.8 వేల విలువైన మత్స్య సంపద దొరికేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని చెబుతున్నారు. ఒక్కసారి వేటకు వెళ్తే చిన్నబోటుకు రూ.2 వేలు, పెద్ద బోటుకు రూ.25 వేల నుంచి రూ.30వేల వరకూ ఆయిల్‌కు ఖర్చవుతుందని తెలిపారు. పెద్ద బోట్లలో 12 మంది వరకూ వేటకు వెళ్తారని, 15 రోజుల వరకూ సముద్రం లోనే ఉండాల్సి ఉంటుందన్నారు. ఆయిల్, ఐస్, ఇతర నిర్వహణకు మొత్తంగా రూ.1.50 లక్షల వరకూ ఖర్చు అవుతుందని తెలిపారు. ఖర్చులుపోనూ గతంలో రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ ఆదాయం సమకూరేదని, ప్రస్తుతం చేపలు దొరక్కపోవడంతో ఖర్చులు కూడా రావట్లేదని ఉప్పాడ మత్స్యకారులు తెలిపారు.గత జగన్ ప్రభుత్వ హయాం నుంచి ఈ సమస్యల పరిష్కారం కోసం మత్స్యకారులు ఆందోళనలు సాగిస్తున్నారు. మత్స్యకారులు గతేడాది ఏప్రిల్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. బీచ్ రోడ్డుని పూర్తిగా నిర్బంధించి పది రోజులపాటు నిరసన గళాన్ని వినిపించారు. ఎన్నికల కోడ్‌తో ఆందోళన విరమించారు. ఎన్నికల సమయంలో ఉప్పాడలో నిర్వహించిన బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడారు. కాలుష్య పరిశ్రమలను నిలిపేస్తామని హామీ ఇచ్చారు. ఆయన డిప్యూటీ సిఎం అయినప్పటికీ హామీ అమలు కాలేదు. దీంతో, మత్స్యకారులు మళ్లీ ఆందోళనబాట పట్టారు. వేల సంఖ్యలో ఉప్పాడ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ స్పందించి ఇటీవలే వారితో చర్చించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి వంద రోజుల సమయం కావాలని కోరారు. న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీ ఎంతవరకు అమలవుతుందో చూడాలి.

# ఎస్సీ వర్గీకరణ ఓ రాజకీయ కుట్ర

**చైతన్యమైన దళితుల మధ్య రిజర్వేషన్ల పేరుతో వర్గపోరుకు నాంది**

**శాస్త్రీయత లేని రాష్ట్ర జనాభా లెక్కలతో ఎస్సీ రిజర్వేషన్లు**

**మాల సామాజిక నేతల్లారా రాజకీయ చెంచాగిరి వదిలేసి జాతిపట్ల ఉద్యమ పోరుకు మద్దతుగా నిలవండి**

**విలేకరుల సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్**




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యతపై దేశవ్యాప్త చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర జరిగిందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అండ్ రాక్స్ డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ దళితులకు రిజర్వేషన్ పేరుతో పడేసే ఎంగిలి మెతుకుల్లోనేనా వర్గీకరణ పేరుతో వాటాలు, సామాజిక న్యాయం మిగతా వాటికి అక్కర్లేదా రేవంత్ రెడ్డి, చంద్రబాబు అనుభవించే ముఖ్యమంత్రి పదవికి సామాజిక న్యాయం అక్కర్లేదా. వారు జనాభా దామాషా ప్రకారం ముఖ్యమంత్రి పదవులను ఇచ్చేస్తారా అని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్, హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే. బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని ప్రధాని మోడీ దేశం మొత్తం చేశాడని విమర్శించారు. శాస్త్రీయతలేని రాష్ట్ర జనాభా లెక్కలతో ఎస్సీ రిజర్వేషన్ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోందని, ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ జీ అని నిలదీశారు. అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ ఉప-కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు. ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నించి నిలదీశారు. తెలంగాణ, ఆంధ్ర ముఖ్యమంత్రులు రేవంత్, చంద్రబాబు మాల సామాజిక వర్గంపై కుట్రపన్ని అణిచి వేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందేనన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోర అన్యాయం అన్నారు. చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు, రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప, జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. రిజర్వేషన్లు బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగులరా మాల జాతిని తొక్కేస్తా ఉన్నారు. ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి, మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండని గొంతెత్తారు. తెలుగు రాష్ట్రాల్లో మాల సామాజికవర్గం పూర్తిగా ఉనికిని కోల్పోయామని, శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామ ప్రభాకర్ రావు, బల్లెం లక్ష్మణ్, మిరియాల బాలశౌరి, తోట దుర్గాప్రసాద్, కనికెళ్ళ నాని, నెల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించిన: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ :

**... నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి.**

**.. పెట్రోలింగ్ పెంచాలి, విజిబుల్ పోలింగ్ చేయాలి.**

**... అక్రమ వ్యాపారాలు చేసే వారి పై చర్యలు తీసుకోవాలి.**

అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్, 13. సామాజిక అంశాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.జిల్లా ఎస్పీ శ్రీ డాక్టర్ వినీత్ సోమవారం రోజు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు పోలీసు స్టేషన్ల వారిగా పోలీస్ స్టేషన్లలో గత 5 సం.ల



నుండి జరిగిన పెద్ద నేరాలు, దొంగతనాలు, కమ్యునల్ ఇన్సిడెంట్స్ తదితర విషయాలు చర్చించి పలు సూచనలు చేశారు. ప్రతిరోజు ఎన్ని పిర్యాదులు వస్తున్నాయి, వాటికి ఎన్ని కేసులు నమోదు చేస్తున్నారు, పిర్యాదులు పోలీసు స్టేషన్ కు వస్తె కచ్చితంగా కేసు నమోదు చేయాలని తదుపరి కేసు విచారించి బాధితులను న్యాయం అందించాలని తెలిపారు. అలాగే లాంగ్ పెండింగ్ కేసులు గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను అడిగి తెలుసుకుని, పెండింగ్ కు గల కారణాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అలాగే జిల్లాలో దొంగతనాలు, ప్రాపర్టీ దొంగతనాలు, రికావరి దొంగతనం కేసులు త్వరగా చేధించాలాలని తెలిపారు. కేసుల పెండెన్స్ ని పూర్తిగా తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా పరిధిలో రాత్రి వేళలో పెట్రోలింగ్ పెంచాలని, డే టైమ్ లో పబ్లిక్ సంచరించే ప్రదేశాలలో విసబుల్ పోలీసింగ్ చేయాలని, ప్రత్యేకంగా దొంగతనాలు మరియు రోడ్డు ప్రమాదాల నివారణ పై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఓపెన్ డ్రింకింగ్ అరికట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... జిల్లా పరిధిలో నేరాల నియంత్రణపై దృష్టి సారిస్తూ ముందస్తు పాత నేరస్తులపై, రౌడీషీటర్స్, సస్పెక్ట్ ల పై నిఘా ఉంచాలని, జిల్లాలో దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ గ్రామాల్లో పర్యటిస్తూ సమాచారాన్ని సేకరించాలని, మరియు ప్రతి పోలీస్ స్టేషన్లో ఎస్సైలు గ్రామాలలో పర్యటించి ప్రజలతో మమేకమవుతూ సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళల భద్రత విద్యార్థుల భద్రత ట్రాఫిక్ నియంత్రణ పై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిధిలో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా మానిటర్ చేయాలని తెలిపారు. పోలీస్ అధికారులు సిబ్బంది కచ్చితంగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పి మహమ్మద్ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, ఆర్ ఐ నరసింహ, సిఐ లు శివశంకర్, రామ్ లాల్, సైదులు, ఎస్సై లు వెంకటేశ్వర్లు, రాముడు , రాజు, విజయ్ కుమార్, బాలరాజు, రాము, సురేష్, ఎస్ ఎం నవీద్, అశోక్ బాబు, సునీత, రమేష్, గాయత్రి, మహేశ్వరి, స్టేషన్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనపూర్ ప్రాజెక్టు వద్ద చేపల వేటకు వెళ్లి యువకుడు గల్లంతు..,



**కొల్చారం, అక్టోబర్ 13 (అక్షర కలం):-**

ఘనపూర్ ఆనకట్ట దిగువ భాగంలో మంజీరా నదిలో చేపల వేటకు వెళ్లి నదిలో పడి యువకుడు గల్లంతైన సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. కొల్చారం పోలీసులు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన బుడ్డెన్నోళ్ల సురేష్ (23) సోమవారం సాయంత్రం మంజీరా ప్రవాహం తగ్గడంతో ఆనకట్ట దిగువ భాగంలోని నది పాయలో చేపలు పట్టడానికి వెళ్ళాడు. అదుపుతప్పి నది లో పడి గల్లంతయ్యాడు. వెంటనే సమాచారాన్ని స్థానిక జాలర్లు కొల్చారం పోలీసులకు అందించడంతో కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మొయినుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పిలిపించి యువకుని ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# ప్రకృతి వైపరీత్యాలను నిరోధించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి కర్తవ్యం



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13:**

ప్రకృతి వైపరీత్యాలను నిరోధించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ రాజలింగు మోతే తెలిపారు. సోమవారం ప్రకృతి వైపరీత్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, మనిషి జీవించేందుకు అవసరమైన ప్రతీదీ ు వాయువు, నీరు, భూమి, అరణ్యాలు, వృక్షాలు, వాతావరణం ు అన్నీ ప్రకృతిచే ప్రసాదించబడినవేననీ, అయితే, కాలక్రమేణా మానవుడి అధిక స్వార్థం, అభివృద్ధి పట్ల ఆకాంక్ష, ప్రకృతి నియమాలను పట్టించుకోకపోవడం వంటివి ఎన్నో ప్రకృతి వైపరీత్యాలకు దారి తీశాయన్నారు. వీటిని అరికట్టాల్సిన బాధ్యత మాత్రం ప్రజలదేనని అన్నారు. అడవుల నరికి వేసుకోవడం, హేతుబద్ధంకాని విధంగా పారిశ్రామిక విస్తరణ, ప్లాస్టిక్ వాడకాలు, భూమికి మించి భవన నిర్మాణాలు, రసాయనికాలు, పొలాల్లో వాడే ప్రాసెస్డ్ ఫెర్టిలైజర్లు, అతి ఎక్కువగా వాహనాలను వాడటం వల్ల వాయు కాలుష్యం వంటి చర్యలన్నీ సమతుల్య ప్రకృతి వ్యవస్థను దెబ్బతీసి, ప్రకృతి వైపరీత్యాలకు దారి తీస్తున్నాయన్నారు. ప్రతి పౌరుడిగా ప్రకృతిని పరిరక్షించడం కర్తవ్యమని అన్నారు.

# తడిసిన ప్రతి గింజ ప్రభుత్వమే కొంటుంది : రైతులకు ఎమ్మెల్యే వీరేశం భరోసా



**నకిరేకల్ నియోజకవర్గం : అక్షర కలం ప్రతినిధి**

అకాల వర్షాలకు నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా నష్టపోయిన ప్రతి రైతు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం తెల్లవారుజామున వచ్చిన అకాల వర్షాలకు నియోజకవర్గంలోని నార్కట్పల్లి , చిట్యాల, రామన్నపేట మండలాలలో వర్షాల వల్ల నష్టపోయిన రైతులందరికీ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. నష్టపోయిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పాడు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామన్నపేట మండలంలో కురిసిన 10 సెంటీమీటర్ల వర్షం కారణంగా ఐకెపి కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవగా పరిస్థితి తెలిసిన వెంటనే అధికారులతో కలిసి పంట నష్టం పరిశీలించామని, తడిచిన ధాన్యాన్ని తొందరగా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు ఎవరూ అధైర్య పడవద్దని, మీ ధాన్యం కోనుగోలు అయే వరకు జాగ్రత్త పడాలని, ప్రభుత్వ పరంగా ధాన్యం కోనుగోల్లను వేగవంతం చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో వర్షాలు ఇంకా ఉన్నాయి కాబట్టి, రైతులు జాగ్రత్తగా ఉండాలని ధాన్యం తడవకుండా ఉండేలా కావలసిన జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే తో పాటు ఆర్డిఓ, ఎమ్మార్వో వివిధ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు రైతులను పరామర్శించారు.

# హోండా షోరూంకు కన్నం హార్డ్ డిస్కులేత్తుకెళ్ళి దొంగ.



అక్షర కలం నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13. మక్తల్.: రోజు విడిచి రోజు మక్తల్ పట్టణంలో ఏదో ఒక మూలనా దుకాణాలకు కన్నం పెట్టి అందినకాడికి పట్టుకెళుతు అనవాళు దోరక్కుండా తన చోరకళ కణాచిని(పనితనం) పోలీసులకు చూపిస్తున్నాడు దొంగ. జరిగిన సంఘటనపై యజమాని పోలీసులు నోరు మిరపక పోవడంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ం రాత్రి 167 జాతీయ రహదారిలో దోంగఎలాన్ హోండా షోరూం వెనక మెట్ల కింద ఉన్న వాష్ రూము గోడకు కన్నం పెట్టి షో రూము లోకి దూరి క్యాష్ కౌంటర్ బీరువాను పగల కొట్టిన నగదు దోరక్క సామాన్లను చిందరవందరగా పడవేసి తను చేన పని సీసీ పుటేజిలో రికార్డైందని యదా విధిగా సీసీ కెమెరాలను డివిఆర్ పట్టుకెళ్ళాడు. సోమవారం ఉదయం షోరూమ్ తేరిచిన ఓనర్ మెగా రెడ్డి షోరూంలో చెల్లాచెదురుగా సామాన్లు.విలువైన ఫైళ్ళు చూసి దొంగ దూరిందని పోలీసులకు ఫిర్యాదు చేయడం సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు పరిసరాలను పరిశీలించి యజమాని ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుమన్నారు. తెల్లారితే ఎక్కడ దొంగతనాలు జరిగాయో అని వినాల్సి వస్తుందో అని పట్టణ ప్రజలు భయపడుతున్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13:**

వివిధ సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు చేస్తున్న దరఖాస్తులపై సంబంధిత శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం గద్దరాగడి గ్రామానికి చెందిన కట్కూరి దేవేందర్ రెడ్డి తాము గతంలో 6 మంది కలిసి భూములు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నామని, రెవెన్యూ శాఖ జారీ చేసిన పట్టాలో విస్తీర్ణం వివరాలు తప్పుగా నమోదు చేయడం జరిగిందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రామకృష్ణాపూర్ ప్రాంతానికి చెందిన మారుపెల్లి పోచమ్మ తన భర్త మరణించినందున వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమారం మండలం పోతనపల్లి, ఆర్ అండ్ ఆర్ కాలనీవాసులు తమ భూములు గొల్లవాగు ప్రాజెక్టులో ముంపుకు గురయ్యాయని, ఈ క్రమంలో తమ గ్రామానికి కేటాయించిన ప్రయోజనాల వివరాలు అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం 11వ వార్డుకు చెందిన కల్వల ప్రేమలత ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తమ పేర్లు వచ్చినప్పటికీ, కొందరు కక్షపూరితంగా ఇండ్ల పట్టా రాకుండా అడ్డుకుంటున్నారని, తనకు ఇందిరమ్మ ఇండ్ల పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన మంద అనిత మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలోని వెంకటేశ్వర, తిరుమల టౌన్ షిప్ కాలనీవాసులు తమ కాలనీలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన సోదర అంకమ్మ తనకు అంగన్వాడి కేంద్రంలో ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం రాజారాం గ్రామానికి చెందిన సూదు బాపు తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేస్తారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో 43 దరఖాస్తులు అందాయని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా, అనిత, వైద్యాధికారులతో కలిసి పాల్గొన్నారు. సిపిఆర్ ప్రాముఖ్యత, సిపిఆర్ చేయడం పై వైద్యాధికారులకు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అత్యవసర సమయంలో గుండె ఆగిన వ్యక్తికి వెంటనే చేయవలసిన ప్రాణ రక్షణ చర్య అని తెలిపారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



# టీమిండియా భారీ స్కోరు

### 578-5 వద్ద తొలి ఇన్నింగ్ డిక్లేర్

### సెంచరీలతో అదరగొట్టిన జైస్వాల్, గిల్!

### వెస్టిండీస్ నాలుగు వికెట్లకు 140 పరుగులు

### ఇంకా 378 పరుగుల వెనుకంజలో విండీస్

తొలి టెస్టును ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో కైవసం చేసుకున్న టీమిండియా రెండో టెస్టులోనూ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. శనివారం రెండో రోజు ఆటముగిసే సరికి వెస్టిండీస్ 43 ఓవర్లలో నాలుగు వికెట్లకు 140 పరుగులు చేసింది. వన్ డౌన్ బ్యాటర్ ఆలిక్ అతనాజ్ (41) టాప్ స్కోరర్ గా నిలిచాడు. క్రీజులో షాయ్ హోప్ (31 బ్యాటింగ్), వికెట్ కీపర్ బ్యాటర్ టెవిన్ ఇమ్లాచ్ (14 బ్యాటింగ్) ఉన్నారు. ఇంకా 378 పరుగుల వెనుకంజలో విండీస్ నిలిచింది. భారత బౌలర్లలో రవీంద్ర జడేజాకు మూడు వికెట్లు దక్కాయి. కుల్దీప్ యాదవ్ కు ఒక వికెట్ దక్కింది. అంతకుముందు తొలి ఇన్నింగ్సు ను 578-5 వద్ద భారత్ డిక్లేర్ చేసింది. జోమెల్ వర్రికాన్ కు మూడు వికెట్లు దక్కాయి. రవీంద్ర జడేజా(3/98) తీన్మార్ బౌలింగ్‌తో రెండో రోజు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 43 ఓవర్లలో 4 వికెట్లకు 140 పరుగులు చేసింది. ఆ జట్టు ఇంకా 378 పరుగుల వెనుకంజలో ఉంది. ఓపెనర్లు త్యాగనరైన్ చంద్రపాల్(67 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 34), జాన్ కాంప్‌బెల్(25 బంతుల్లో 2 ఫోర్లతో 10) మరోసారి నిరాశపర్చగా.. అలిక్ అథనాజే(84 బంతుల్లో 5 ఫోర్లతో 41), షైహోప్(46 బంతుల్లో 5 ఫోర్లతో 31 బ్యాటింగ్) పర్వాలేదనిపించారు. రోస్టన్ ఛేజ్(0) డకౌటవ్వగా.. టెవిన్ ఇమ్లాచ్(14 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. భారత బౌలర్లలో జడేజా మూడు వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్ ఒక వికెట్ పడగొట్టాడు.అంతకుముందు భారత్ తొలి



ఇన్నింగ్స్‌లో 134.2 ఓవర్లలో 5 వికెట్లకు 518 పరుగుల భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్(258 బంతుల్లో 22 ఫోర్లతో 175), శుభ్‌మన్ గిల్(196 బంతుల్లో 2 సిక్స్‌లతో 16 ఫోర్లతో 129 నాటౌట్) శతకాలతో చెలరేగారు. నితీష్ కుమార్ రెడ్డి(54 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 43), ధ్రువ్ జురెల్(79 బంతుల్లో 5 ఫోర్లతో 44), కేఎల్ రాహుల్(54 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 38) హాఫ్ సెంచరీలు చేజార్చుకున్నారు. వెస్టిండీస్ బౌలర్లలో జొమెల్ వారికన్(3/98) మూడు వికెట్లు తీయగా.. రోస్టన్ ఛేజ్ ఓ వికెట్ పడగొట్టాడు. మూడో రోజు ఆట మ్యాచ్ గమనాన్ని నిర్దేశించనుంది. వెస్టిండీస్ బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకొని బ్యాటింగ్ చేస్తే.. మ్యాచ్ రసవత్తరంగా మారుతుంది. అలా కాకుండా పెవిలియన్ క్యూ కడితే భారత్ ఏకపక్ష విజయాన్నందుకోనుంది. రెండో రోజు ఆటలోనూ మూడు సెషన్లలో టీమిండియా



ఆధిపత్యం చెలాయించింది. 318/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. రెండో ఓవర్‌లోనే అనవసర పరుగుకు ప్రయత్నించి యశస్వి జైస్వాల్ రనౌట్‌గా వెనుదిరిగాడు. శుభ్‌మన్ గిల్‌తో సమన్వయ లోపం కారణంగా అతను డబుల్ సెంచరీ చేజార్చుకున్నాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 74 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన నితీష్ కుమార్ రెడ్డితో కలిసి గిల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో గిల్ 95 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో నితీష్ కుమార్ రెడ్డి దూకుడుగా ఆడే ప్రయత్నంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. క్రీజులోకి ధ్రువ్ జురెల్ రాగా.. మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడిన గిల్ తొలి సెషన్‌ను ముగించాడు. దాంతో టీమిండియా 427/4 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.రెండో సెషన్‌లోనూ సాధికారికంగా బ్యాటింగ్ చేసిన గిల్.. 177 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ధ్రువ్ జురెల్ కూడా అతనికి అండగా నిలిచాడు. హాఫ్ సెంచరీ ముంగిట రోస్టన్ ఛేజ్ బౌలింగ్‌లో ధ్రువ్ జురెల్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 102 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే ఇండియా తమ తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్.. భారత పేసర్లను ఆచితూచి ఆడింది. దాంతో జడేజాను బరిలోకి దింపిన గిల్ ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. ఓపెనర్ కాంప్‌బెల్ కొట్టిన షాట్‌ను షార్ట్ లెగ్ ఫీల్డర్ సాయి సుదర్శన్ అద్భుతంగా అందుకున్నాడు. ఈ క్యాచ్ పట్టే క్రమంలో అతని చేతికి గాయమైంది. క్రీజులోకి వచ్చిన అథనజేతో కలిసి చంద్రపాల్ ఆచితూచి ఆడాడు. దాంతో 26/1 స్కోర్‌తో విండీస్ టీబ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లో విండీస్ ద్వయం సాధికారికంగా బ్యాటింగ్ చేసింది. ఓపికగా ఆడిన ఈ జోడీ వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించింది. హాఫ్ సెంచరీ దిశగా సాగిన చంద్రపాల్‌ను జడేజా రాహుల్ సాయంతో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 66 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. షైహోప్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించిన అలిక్ అథనజే(41)ను కుల్దీప్ యాదవ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే రోస్టన్ ఛేజ్(0)ను జడేజా డకౌట్ చేశాడు. క్రీజులోకి వచ్చిన ఇమ్లాచ్‌తో కలిసి షైహోప్ మరో వికెట్ పడకుండా ఆచితూచి ఆడి రెండో రోజు ఆటను ముగించాడు.

# టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా చరిత్ర

### వరుసగా ఐదు వికెట్లకు 50 ప్లస్ భాగస్వామ్యాలు

### 65 ఏళ్లలో ఇదే తొలిసారి!

టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా చరిత్ర సృష్టించింది. 65 ఏళ్ల తర్వాత వెస్టిండీస్‌పై వరుసగా ఐదు వికెట్లకు 50 ప్లస్ భాగస్వామ్యాలను నమోదు చేసిన జట్టుగా భారత్ అరుదైన రికార్డ్ నమోదు చేసింది. వెస్టిండీస్‌తో న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా ఈ ఫీట్ సాధించింది. ఈ ఇన్నింగ్స్‌లో టీమిండియా టాప్-5 బ్యాటర్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్, నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్ వరుసగా ఐదు వికెట్లకు 50ం రన్స్ పార్ట్‌నర్‌షిప్స్ అందించారు. తొలి వికెట్‌కు రాహుల్-జైస్వాల్ 58, రెండో




వికెట్‌కు జైస్వాల్-సాయి సుదర్శన్ 193, మూడో వికెట్‌కు జైస్వాల్-శుభ్‌మన్ గిల్ 69, నాలుగో వికెట్‌కు శుభ్‌మన్ గిల్-నితీష్ కుమార్ రెడ్డి 91, ఐదో వికెట్‌కు శుభ్‌మన్ గిల్-ధ్రువ్ జురెల్




102 పరుగుల భాగస్వామ్యాలను నమోదు చేశారు.1960 తర్వాత వెస్టిండీస్ జట్టుపై ఒక టీమ్ వరుసగా ఐదు వికెట్లకు 50 ప్లస్ రన్స్ పార్ట్‌నర్‌షిప్స్ నమోదవ్వడం ఇదే తొలిసారి. గతంలో ఈ రికార్డ్‌ను వెస్టిండీస్‌పై ఆస్ట్రేలియా నమోదు చేసింది. 1960లో బ్రిస్బేన్ వేదికగా జరిగిన గబ్బా టెస్ట్‌లో ఆసీస్ ఈ ఫీట్ సాధించింది.93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో టీమిండియా ఈ ఫీట్ సాధించడం మూడో సారి. 1993లో తొలిసారి, 2023లో ఆస్ట్రేలియాపై రెండో సారి టీమిండియా వరుసగా 5 వికెట్లకు 50 ప్లస్ రన్స్ భాగస్వామ్యాలను నమోదు చేసింది. తాజాగా మరోసారి ఈ ఫీట్ అందుకుంది.




# కొత్త ఆటగాళ్లపై ఆర్సీబీ దృష్టి

### విఫలమైన ఆటగాళ్లను తప్పించే యోచన

17 ఏళ్ల పోరాటం తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఈ ఏడాది విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. మూడుసార్లు ఫైనల్స్ కు వెళ్లి రన్నరప్ తోనే సరిపెట్టుకున్న ఆర్సీబీ.. నాలుగోసారి మాత్రం ఫైనల్ హార్డిల్స్ ను దాటింది. కొత్త కెప్టెన్ రజత్ పతిదార్ తొలిసారి జట్టుకు టైటిల్ రుచి చూపించి, ఎన్నో ఏళ్ల కరువును తీర్చాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఈ ఏడాది డిసెంబర్ లో జరిగే వేలానికి ముందు జట్టులోని ముగ్గురు ఆటగాళ్లను రిలీజ్ చేసే అవకాశముంది. ఈసారి జట్టు అనుభవజ్ఞులు, యువకులతో కూడి ఉండి సూపర్బ్ గా కనిపిస్తోంది. అయినా కూడా కొంతమంది ఆటగాళ్లను నిరూపించుకోలేక పోయారు. వాళ్లకు



జట్టు నుంచి ఉద్వాసన కలగడం ఖాయమని తెలుస్తోంది. రాబోయే వేలానికి పర్స్ అమౌంట్ ను సమకూర్చుకోవడం కోసం ఆర్సీబీ ఈ చర్యలు చేపట్టవచ్చని తెలుస్తోంది.2011 నుంచి ఐపీఎల్లో ఆడుతున్న మయాంక్.. ఇప్పటివరకు రెండు సీజన్లలో ఆడాడు. 2700లకు పైగా పరుగులను



సాధించాడు. అయితే గతేడాది నాలుగు మ్యాచ్ ల్లో అవకాశం లభించినప్పటికీ కేవలం 96 పరుగులను మాత్రమే చేశాడు. వెటరన్ ఆటగాడు కావడం, యువకులతో పోటీ తీవ్రంగా ఉండటంతో మయాంక్ ఐపీఎల్ కు దూరమయ్యే అవకాశముంది. అంతకుముందు ఏడాది తను సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడినా విఫలమయ్యాడు. దీంతో ఈసారి అతనికి జట్టు నుంచి ఉద్వాసన తప్పక పోవచ్చని తెలుస్తోంది. 2024 సీజన్ లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆల్ రౌండ్ ప్రదర్శన చేసిన రసిఖ్.. ఈసారి మాత్రం పూర్తిగా తేలిపోయాడు. ఈ సీజన్లో కేవలం 6 ఓవర్లు వేసినప్పటికీ ఒక్క వికెట్ కూడా తీయలేక పోయాడు. బ్యాటింగ్ లోనూ అతని ప్రదర్శన అంతంతమాత్రమే. ఈ నేపథ్యంలో ఈ అన్ క్యాప్డ్ ప్లేయర్ ను వేలానికి ముందుగా రిలీజ్ చేయవచ్చు. అయితే ఆల్ రౌండ్ నైపుణ్యాలు ఉండటం, యువకుడు అవడంతోట తనను వేరే ఫ్రాంచైజీ తీసుకునే అవకాశాలు ఉన్నాయి. స్పిన్ బౌలింగ్, విధ్వంసక బ్యాటింగ్ తో అలరించే లియామ్.. తమ జట్టులో ఉండాలని అన్ని జట్లు కోరుకుంటాయి. అయితే ఈ సీజన్ లో తన ప్రదర్శన పేలవంగా ఉంది. అంచనాలకు తగినట్లుగా రాణించడంలో ఘోరంగా విఫలమయ్యాడు. పది మ్యాచ్ లు ఆడిన తను కేవలం 112 పరుగులు మాత్రమే చేశాడు. స్ట్రైక్ రేట్ కూడా 133 ఉంది. ఈ క్రమంలో తనకు కూడా ఎగ్జిట్ డోర్ ను ఫ్రాంచైజీ చూపించే అవకాశముంది. అయితే ఎప్పుడు ఎలా ఆడతాడో తెలియని లివింగ్ స్టన్.. వేలానికి ముందు మిగతా టోర్నీల్లో సత్తా చాటి, ఫామ్ లోకి వస్తే తనను రిటైన్ చేసే అవకాశాలను కూడా తోసిపుచ్చలేం. ఏదేమైనా వేలానికి దాదాపు రెండు నెలలు గడువు ఉండటంతో ఈ లోపు ఫ్రాంచైజీ ఏదైనా నిర్ణయం తీసుకునే అవకాశముంది.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) ఎంపికపై అభిప్రాయ సేకరణ



**అక్షర కలం/పాలేరు:**

రేపు ఏదులాపురం మున్సిపాలిటీ రెడ్డిపల్లిలోని అమ్మ ఫంక్షన్ హాల్లో ఖమ్మం తిరుమలాయపాలెం మండల బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) నియామక ప్రక్రియలో భాగంగా అభిప్రాయ సేకరణకు ఏఐసీసీ ఆదేశాలు, పీసీసీ సూచనల మేరకు పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ, తిరులాయపాలెం మండలాలకు చెందిన బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం ఈ నెల 14వ తేదీ మంగళవారం (రేపు) ఉదయం 10 గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డిపల్లిలో గల అమ్మ ఫంక్షన్ హాల్లో జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తప్పనిసరిగా హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.

# మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా పాన్ ఇండియా జాతీయస్థాయి కీర్తి పురస్కార్ అవార్డులను అందుకున్న టీజెఎస్ ఖమ్మం జిల్లా కన్వీనర్ వర్ధబోయన బాబు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం ప్రాంతానికి చెందిన వర్ధబోయన బాబు (తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా కన్వీనర్) పాన్ ఇండియా జాతీయస్థాయి కీర్తి పురస్కార్ పేరిట ఇస్తున్న అవార్డులను తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ , హౌసింగ్ , సమాచార శాఖ మాత్యులు , మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు . గత 30 సంవత్సరాలుగా కార్మిక కర్షక , విద్యార్థి సామాజిక సమస్యలు , పీడిత తాడిత వర్గ ప్రయోజనాల కోసం నిరంతరాయంగా చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని పొందడం జరిగిందని తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా కన్వీనర్ వర్ధబోయన బాబు పేర్కొన్నారు . ఈ పురస్కారాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు . అలాగే పాన్ ఇండియా డైరెక్టర్ అద్దంకి యూనారాజా మాట్లాడుతూ ఈ యొక్క పురస్కారాన్ని అందజేస్తున్నందుకు మాకు చాలా గర్వకారణంగా ఉందన్నారు . ఇటువంటి ఆదర్శమూర్తులు ప్రజలకు మరింత సేవ చేసేందుకు ప్రోత్సాహంగా ఈ సత్కారాన్ని మేము అందజేస్తున్నాము అని తెలిపారు . బాబు ప్రజాసేవలో మరింత ఉన్నతలుగా ఎదగాలని ఆకాంక్షించారు . ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ మంత్రి శ్రీనివాస్ రెడ్డికి , యోనా రాజా కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ అవార్డుతో నాపై సేవ చేసే బాధ్యత మరింత పెరిగిందని అన్నారు . ఈ కార్యక్రమాన్ని హైదరాబాదులో మంత్రి కోటర్స్ లో బంజారాహిల్స్ నందు క్వార్టర్ నెంబర్ 6 లో నిర్వహించడం జరిగింది .





# రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పురస్కారాలు అందుకున్న నారాయణపేట జిల్లా వాసులు



**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 13,**

ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర టి ఆర్ఎస్ఎంఏ (ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో బెస్ట్ టీచర్ అవార్డులను హైదరాబాద్ పంజాగుట్ట ఆడిటోరియం లో అందించారు. నారాయణపేట జిల్లా నుంచి కృష్ణగోకులం స్కూల్ కరస్పాండెంట్ సుదర్శన్ రెడ్డి తో పాటు శ్రీహంసవాహిని స్కూల్ కరస్పాండెంట్ రాజేష్ కుమార్ లు ఎంపికయ్యారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉన్నత మండలి వైస్ చైర్మన్ పురుషోత్తం రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానించి, బొకే, జ్ఞాపిక అందజేశారు. కార్పొరేట్ పాఠశాలల కంటే బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ లో చక్కటి బోధన జరుగుతుందని, చదువుతోపాటు క్రమశిక్షణ, మానవత విలువలు అందిస్తున్నారని గుర్తు చేశారు. నేటి కాలంలో విద్యను పొందే విద్యార్థులు వారి జీవితంలో స్థిరపడే విధంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ ఎస్ ఎం ఎ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, కోశాధికారి జయసింహ గౌడ్, యాదగిరి శేఖర్ రావు పాల్గొన్నారు.

# అత్యంత అవినీతి రాష్ట్రంగా తెలంగాణ

**ఏపని చేయాలన్నా పర్సెంటీజీలు వసూళ్లు**

**కాంగ్రెస్ రాకతో అభివృద్ధి వెనక్కి**

**ఉప ఎన్నికలో జూబ్లీహిల్స్ సురుకు తగలాలి**

**పార్టీ కార్యకర్తల భేటీలో హరీష్ రావు**

**హైదరాబాద్, అక్షర కలం**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను అత్యంత అవినీతి రాష్ట్రంగా మార్చేశారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు విమర్శించారు. ఏ పని జరగాలన్నా కాంగ్రెస్ నేతలు కమిషన్లు అడుగుతున్నారని ఆరోపించారు. రహమత్‌నగర్‌లో పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే ఆరు గ్యారంటీలు అమలవుతాయి. మా హయాంలో పేదల కోసం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశాం. అక్కడ పనిచేసే వైద్యులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదు. ఔషధాలు కూడా ఉండటం లేదు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లే కూలుస్తున్నారు.. పెద్దలవి కూల్చడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీలు ఇచ్చిందని.. 700 రోజులు దాటినా వాటిని అమలు చేయడం లేదని.. అందుకే అందుకే రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సురుకు తగలాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీశ్‌రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చాలా ముఖ్యమైన ఎన్నిక అని..యావత్ తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తు చిత్తుగా ఓడితే రేవంత్ రెడ్డికి కనువిప్పు కలుగుతుందని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారన్నారు. లేకుంటే ఆరు గ్యారెంటీలు ఎగ్గొట్టినా, హామీలు అమలు చేయకపోయినా, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చినా నాకే ఓటు వేశారని రేవంత్ అంటాడని చెప్పారు. ఉద్యోగాలు రావాలన్నా.. పింఛన్లు రావాలన్నా, పథకాలు అమలు కావాలన్నా, హైడ్రా ఆగాలన్నా బీఆర్ఎస్ పార్టీ గెలవాలి, మాగంటి సునీతా గెలవాలన్నారు. రెండేళ్లలో రేవంతు రెడ్డి రాష్ట్రాన్ని అవినీతిమయంగా చేసిందని.. కేసీఆర్ ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దితే, అత్యంత అవినీతి రాష్ట్రంగా తయారు చేసిందని మండిపడ్డారు. బిల్డింగ్ పర్మిషన్‌కు స్క్వేర్ ఫీట్‌కు రూ.75, ఫైనాన్స్ బిల్లు క్లియర్ కావాలంటే 12శాతం కమిషన్ ఇవ్వాలట అంటూ ఆరోపించారు. ఇళ్లు జాగ, భూముల సమస్యలు పరిష్కారం కావాలంటే 40 శాతం భూములు రాసివ్వాలట.. మొత్తం పర్సెంటేజీలు డిసైడ్ చేసిందని ధ్వజమెత్తారు. ఒకప్పుడు తెలంగాణ అంటే పెట్టుబడులకు స్వర్గధామమని.. తెలంగాణ ఏ పథకం ప్రారంభిస్తే దేశం మొత్తం ఆ పథకం ప్రారంభించేదని.. తెలంగాణ అనుసరిస్తే, దేశం ఆచరించేదన్నారు. ఒక రాష్ట్రం ఎట్ల ఉండాలో కేసీఆర్ తయారు చేస్తే, రాష్ట్రం, సీఎం ఎట్ల ఉండగూడదో రేవంతు తయారు చేసిండని విమర్శించారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. గాంధీ టోపీలు పెట్టి ప్రజలను మోసం చేశారని.. కేసీఆర్ 350 బస్తీ దవాఖానలు ప్రారంభించారని.. ఉచితంగా పరీక్షలు చేసే విధంగా డయాగ్నోస్టిక్స్ సెంటర్లు ప్రారంభిస్తే రేవంత్ ప్రభుత్వం బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టించిందని.. ఆరు నెలలుగా బస్తీ దవాఖానల వైద్య సిబ్బంది జీతాలు చెల్లించడం లేదు, మందులు లేవన్నారు. వాళ్లకు జీతాలు ఇవ్వకుండా మీకు వైద్య సేవలు అందకుండా రేవంత్ రెడ్డి చేస్తున్నాడని ధ్వజమెత్తారు. బస్తీ దవాఖానలు చూస్తే కేసీఆర్ గుర్తుకు వస్తారు, కాబట్టి బస్తీ దవాఖానల ఉనికి లేకుండా చేస్తున్నడని.. నీళ్ల బిల్లులు అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నపుడు 20వేల లీటర్ల వరకు బిల్లులు లేవని.. రేవంతు వచ్చిండు బిల్లులు వసూలు చేస్తున్నారన్నారు. జూబ్లీహిల్స్‌లో గెలుపు మాగంటి సునీతమ్మ గెలుపు మాత్రమే కాదని.. తెలంగాణ ప్రజల గెలుపు అని తెలిపారు. హైడ్రా పెట్టి పెద్దోళ్ల ఇండ్లు కూల్చుతలేదు గానీ, పేదోళ్ల ఇండ్లు కూల్చుతున్నడని.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి చీఫ్ విప్, గాంధీల ఇండ్లు, భూములు హైడ్రాకు ఎందుకు కనబడటం లేదని.. గరీబోళ్ల ఇండ్లే హైడ్రాకు కనబడుతున్నాయా? అంటూ నిలదీశారు. 'హైడ్రా కతం హోనాహే.. కాంగ్రెస్ కో హరానేహే.. హైడ్రా బంద్ హోనాతో .. మాగంటి సునితమ్మకో జితానాహే' అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే మీ ఇండ్ల ముందుకు బుల్డోజర్ వస్తది.. అది రావొద్దు అంటే సునితమ్మను గెలిపించాలని పిలుపునిచ్చారు. ముస్లింలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసిందని.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రి ఇవ్వలేదన్నారు. కేసీఆర్ డిప్యూటీ సీఎం, హోం మినిస్టర్ ఇచ్చారని గుర్తు చేశారు. కేసీఆర్, మహమూద్ అలీ ఇద్దరే మొదట మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారన్నారు. షాదీ ముబారక్ కింద తులం బంగారం అన్నాడని.. తులం జాడ లేదు గానీ కల్యాణ లక్ష్మి చెక్కు ఏడాది దాటినా ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ కిట్ బందు, బతుకమ్మ చీర బందు, రంజాన్ తోఫా బంద్, ఓవర్సీస్ స్కాలర్ షిప్ బందు, దళిత బందు బందు, బీసీ బందు బందు, బస్తీ దవాఖాన ఖతం పట్టించారని ఆరోపించారు. హిందు, ముస్లీం అందరం కలిసి హైద్రాబాద్‌ను, తెలంగాణను కాపాడుకోవాలన్నారు. ఇది మాగంటి సునితమ్మ గెలుపు కాదని.. బీఆర్ఎస్ కార్యకర్తల గెలుపు, తెలంగాణ గెలుపుగా అందరం కలిసి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ కార్యకర్తలు బాగా కలిసి పనిచేస్తున్నారని.. కేటీఆర్, తాను జూబ్లిహిల్స్‌ను ఆనుకొని ఉన్నామన్నారు.సునితమ్మకు కుడి, ఎడమ చెయ్యిగా ఉంటామని చెప్పారు. కార్యకర్తలకు ఆపద వస్తే, మెసేజ్ చేస్తే చాలు నేను, తలసాని, కేటీఆర్ ముందుంటామని స్పష్టం చేశారు.

# భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి...జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13:**

ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సంబంధిత సమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కారం పరిష్కరించడం పై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లాలోని జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి సంబంధించిన భూ సమస్యను అతి తక్కువ సమయంలో పరిష్కరించినందుకు గాను సంబంధిత గ్రామస్తులు సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి మొక్కను అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులు, మొఖా, సర్వే నెంబర్లు ఇతర పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, ఇందు కొరకు రాజస్వ మండల అధికారి, తహశీల్దార్, ఆర్ఐ లతో బృందాన్ని



ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మిస్సింగ్ సర్వే నెంబర్, ప్రాంతాల మార్పు, ప్రభుత్వ భూములు, సాదాబైనమా, అటవీ భూములు, హద్దుల నిర్ధారణ, ఇతర భూములకు సంబంధించి భూ భారతి కార్యక్రమంలో పొందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. భూ వివాదాలపై న్యాయస్థానం కంటే ముందు తమను సంప్రదిస్తే సమగ్ర విచారణ జరిపి అసలైన పట్టదారులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని, న్యాయస్థానాలలో కొనసాగుతున్న భూ వివాదాలకు సంబంధించిన కేసులపై ఎలాంటి చర్యలు తీసుకోబడవని తెలిపారు. జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన 457 ఎకరాలకు సంబంధించిన 170 కుటుంబాలు దాదాపు 100 సంవత్సరాలుగా భూ సమస్యలతో బాధపడుతున్నారని, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# డీసీసీ అధ్యక్ష పదవీ ఎన్నిక కోసం అభిప్రాయాలు సేకరణ, ఏఐసీసీ పరిశీలకులు.. వి.నారాయణ స్వామి



**అక్షర కలం/ నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13.**

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో సోమవారం సూర్యచంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీతో పాటు కార్యకర్తలను ముందుండి నడిపించే వ్యక్తి కే జిల్లా అధ్యక్ష పగ్గాలు అందించాలని..., కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం రాష్ట్ర వ్యాప్తంగా నూతన జిల్లా అధ్యక్షుల ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు దాని కోరకు పార్టీ నాయకుల నుంచి జిల్లా అధ్యక్ష పదవి కోసం దరఖాస్తులను, అభిప్రాయాలను స్వీకరించి నివేదిక రూపంలో పార్టీ అధిష్ఠానానికి ఇవ్వనున్నారని అన్నారు. ఇట్టి సమావేశంలో మరికల్, ధన్వాడ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం:

**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్, 13.**

పేట జిల్లా మరికల్ ,మద్దూరు,కొత్తపల్లి,తదితర మండల కేంద్రాల్లో సోమవారం మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా కేంద్రం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 'ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన' (పీఎండీడీకేవై) రైతులకు వరమని వారు అన్నారు. ఈ పథకంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే వెనుకబడిన నారాయణపేట జిల్లాను చేర్చడం సంతోషమన్నారు. కొత్త పథకంలో జిల్లాకు అవకాశం కల్పించిన మహబూబ్‌నగర్ లోకసభ సభ్యురాలు డీకే అరుణమ్మకు కృతజ్ఞతలు అని అన్నారు. ఈ పథకం ఆధారంగా రైతులు పాడి, పవువులు, గొర్రెలు, కోళ్ల పెంపకం వంటి సాగు అనుబంధ రంగాలపై దృష్టిసారించి అధిక ఆదాయాన్ని దక్కించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాపరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కూంద్రు నర్సిములు, మద్దూరు మండల అధ్యక్షులు భవాని శంకర్, విజయ భాస్కర్ రెడ్డి, భరత్ కుమార్, సాయిలు,రాజు గౌడ్,కాశీనాథ్, అశోక్, కొత్తపల్లి మండల అధ్యక్షుడు కేశవ రెడ్డి, జనరల్ సెక్రెటరీ కావలి రాజశేఖర్, మండల మాజి అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,రవి గౌడ్,నారాయణరెడ్డి, రవి, విశ్వనాథ్ రెడ్డి పలువురు రైతులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎస్పీ

**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13.**



జిల్లా నూతన ఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్పీ డాక్టర్ వినీత్ సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన ఎస్పీ కి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణ కు సమన్వయంతో పని చేయాలని సూచించారు. శాఖ పరమైన వివిధ అంశాల పై వారు చర్చించారు.

# జస్టిస్ సిజే గవాయిపై దాడి చేయడం రాజ్యాంగం పైన దాడి చేయడమే సీజే పై దాడిని ఖండించిన సిపిఎం డివిజన్ కార్యదర్శి బండి రమేష్

**అక్షర కలం/పాలేరు:**



తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనంలో సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశం దాసరి మహేంద్ర అధ్యక్షతన జరిగింది ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పాల్గొని ప్రసంగించారు బండి రమేష్ మాట్లాడుతూ భారత దేశంలో అత్యున్నతమైనటువంటి సీజే గవాయిపై దాడి చేయడం అత్యంత హేయమైన చర్యని సీజేపై దాడిని రాజ్యాంగం పై దాడి చేసినట్టుగా నే ఉంటుందని అట్లాంటి చర్యలను దేశ ప్రజలందరూ ఖండించాలని అతనిపై చట్టరీత్య చర్య తీసుకోవాలని బండి రమేష్ పిలుపునిచ్చారు అట్లాగే దేశంలో మతోన్మాద శక్తులు ఆర్ఎస్ఎస్ వ్యక్తులు అరాచకాలు సృష్టిస్తున్నారని ఈ భారత దేశ స్వతంత్ర ఉద్యమంలో ఏనాడు పాల్గొనని ఆర్ఎస్ఎస్ సంస్థలు ఈ దేశంలోని దేశ చరిత్రలో దేశం కోసం పని చేసిన ఆర్ఎస్ఎస్ నాయకులు ఎవరూ అంటే చెప్పలేని వారు ఈరోజు భారత వ్యవస్థ పైన దాడి చేయుచున్నారని వారి చర్యలను దేశ ప్రజలందరూ ఐక్యంగా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ డి బషీరుద్దీన్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పద్మనాభుల సుధాకరరావు తుళ్లూరు నాగేశ్వరరావు అంగిరేకుల నరసయ్య బింగి రమేష్ దాసరి మహేందర్ వర్షపొంగు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు కు ఇసుక కొరత లేకుండా చూడాలి...

నర్సాపూర్, అక్టోబర్ 13 (అక్షరకలం):-

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టీజీఎండీసీ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండలం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక బజార్ను సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తానికి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు కేవలం నల్గొండ నుంచి వస్తున్న ఇసుకకు ఒక్క మెట్రిక్ టన్నుకు రవాణా చార్జి కింద 1200 చెల్లించి గ్రామ కార్యదర్శి ద్వారా టోకెన్ తీసుకొని వస్తే ఇసుకను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇసుక మాఫియాను తొలగించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు. మెదక్ జిల్లాకు 9వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ప్రస్తుతం వివిధ దశలలో ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, టి ఎస్ ఎం డి సి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రౌడీ జనార్ధన్‌గా వస్తున్న విజయ్ దేవరకొండ




వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు విజయ్ దేవరకొండ.. ఈ హీరో మరో చిత్రం 'రౌడీ జనార్దన్' ప్రారంభమైంది. రవి కిరణ్ కోలా దర్శకత్వం వహించనున్న ఈ సినిమాలో విజయ్ సరసన కీర్తి సురేశ్ నటిస్తున్నారు. శనివారం పూజా కార్యక్రమాలతో ఈ సినిమా ప్రారంభమైంది. నిర్మాత అల్లు అరవింద్ కల్‌ఆప్ కొట్టారు. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట షేర్ అవుతున్నాయి. ఈ కార్యక్రమానికి నిర్మాతలు దిల్ రాజు, అల్లు అరవింద్ హాజరయ్యారు. 'రాజావారు రాణిగారు' సినిమాతో తెలుగు ప్రేక్షకులను మెప్పించిన దర్శకుడే రవికిరణ్ కోలా. తొలి మూవీకి భిన్నంగా ఈసారి విజయ్‌తో యాక్షన్‌కు ప్రాధాన్యం ఉన్న కథను తెరకెక్కించనున్నారు. ఈనెల 16 నుంచి ముంబయిలో ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. మొదటిసారి విజయ్ సరసన కీర్తి సురేశ్ కనిపించనుండడంతో దీనిపై ఆసక్తి ఏర్పడింది.





# ఎంగేజ్మెంట్ రింగులతో దర్శనమిస్తున్న రౌడీజంట

వారం రోజులుగా సోషల్ మీడియాను ఓ వార్త కుదిపేస్తోంది. రష్మిక, విజయ్ దేవరకొండ ఎంగేజ్ మెంట్ జరిగిందని.. ఫిబ్రవరిలో పెళ్లి అంటూ ఒకటే రూమర్లు. సోషల్ మీడియా నుంచి మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకు ఇదే వైరల్ అవుతోంది. కానీ ఈ జంట మాత్రం సైలెంట్ గా ఉంటుంది. తమకు అసలు ఎంగేజ్ మెంట్ అయిందో లేదో అనే విషయంపై కూడా క్లారిటీ ఇవ్వట్లేదు. ఎలాంటి ఫొటోలు బయటకు రాకుండానే ఈ వార్తలు దేశ వ్యాప్తంగా వైరల్ అవుతున్నాయి. పెళ్లి విషయంలో ఎందుకు ఇంత సస్పెన్స్‌గా ఉంచుతున్నారో ఎవరికీ అర్థం కావట్లేదు. కనీసం తమ అభిమానుల కోసమైనా.. ఎంగేజ్ మెంట్ గురించి చెప్పొచ్చు కదా. అలా చెప్పకుండా ఎవరి సినిమాల్లో వారు బిజీగా ఉంటున్నారు. ఇన్ని రోజులు ప్రేమ విషయంలో ఎలాగూ సస్పెన్స్ మెయింటేన్ చేశారు. ఇప్పుడు ముఖ్యమైన పెళ్లి విషయంలో ఎందుకు ఇంత సీక్రెట్. వీళ్లు స్పందించకపోయేసరికి అసలు నిజంగా ఎంగేజ్ మెంట్ జరిగిందా లేదా అనే అనుమానాలు పెరుగుతున్నాయి. రకరకాల రూమర్లు వస్తున్నాయి. అక్టోబర్ 3న వీరి నిశ్చితార్థం జరిగిందని సన్నిహితులు వెల్లడించినట్లు వార్తలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా వీరిద్దరూ ఉంగరాలు పెట్టుకొని కనిపించడంతో వీరి ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. ఇటీవల విజయ్ దేవరకొండ పుట్టపర్తి వెళ్లారు. అక్కడ ఆయన చేతికి బంగారపు ఉంగరం కనిపించడంతో అందరూ అది ఎంగేజ్‌మెంట్ రింగ్ అంటూ ఫొటోలు షేర్ చేశారు. తాజాగా నేషనల్ క్రష్ రష్మిక తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టారు. తన అప్‌కమింగ్ సినిమా 'థామా'లోని 'నువ్వు నా సొంతమా' పాట గురించి అందులో రాసుకొచ్చారు. అందులో రష్మిక చేతికి వజ్రపు ఉంగరం కనిపించడంతో మరోసారి వీరి ఎంగేజ్‌మెంట్ వార్త వైరల్ అవుతోంది. వీరిద్దరూ కలిసి 'గీత గోవిందం'లో నటించి మంచి ఆన్‌స్క్రీన్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా సూపర్‌హిట్‌గా నిలిచింది.



# మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

బాలీవుడ్ సూపర్ స్టార్ హీరో అమితాబ్ బచ్చన్ అక్టోబర్ 11న అంటే..శనివారం 83వ ఏడాదిలోకి అడుగు పెట్టారు. ఈ సందర్భంగా అతడికి సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుఉన్నాయి. టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బిగ్ బీకి బర్త్ డే విషెస్ తెలిపారు. ఈ పోస్టులో 'మీకు దగ్గర ఉండి మీ వర్క్‌ను చూడడం, మీతో కలిసి స్క్రీన్ పంచుకోవడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను.. మీరు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలి అంటూ రెబల్ స్టార్ ప్రభాస్ విషెస్ చేశారు. ఇక, వీరిద్దరి కాంబినేషన్‌లో గతేడాది విడుదలైన 'కల్కి 2898 ఏడీ' థియేటర్లలో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. భారీ బ్జడెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, ప్రభాస్ భైరవగా నటించారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు కొనసాగుతున్నాయి. అయితే, ప్రస్తుతం 'కల్కి2'కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి ఇప్పటికే దీపిక పదుకొణెను వైజంతి మూవీస్ తొలగించిన విషయం తెలిసిందే. దీంతో కల్కి2 సీక్వెల్‌లో ఆమె పాత్రను ఎవరు పోషిస్తారా అనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ పాత్రలో బాలీవుడ్ క్వీన్ అలియా భట్ నటించనున్నట్లు న్యూస్ వస్తుంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన కోసం అభిమానులు వేచి చూస్తున్నారు.



# లక్‌కోసం ఎదురు చూస్తున్న కృతిశెట్టి

తొలి సినిమాతోనే తెలుగులో గ్రాండ్ సక్సెస్ అందుకున్న భామల్లో ఒకరు కృతిశెట్టి. ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. అద్భుతమైన నటనతో కుర్రకారు మనసు దోచేసిన కృతిశెట్టి ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు మాత్రం కృతిశెట్టికి నిరాశనే మిగిల్చాయని చెప్పాలి. కృతిశెట్టి హీరోయిన్‌గా నటించిన కస్టడీ, మనమే, ది వారియర్, మాచెర్ల నియోజకవర్గం సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఈ వరుస ఫెయిల్యూర్స్ టాలీవుడ్‌లో కృతిశెట్టి ప్రయాణంపై ప్రభావం చూపించాయి. అయితే ఇక చేసేదేమి లేక తమిళంలో తన లక్‌ను పరీక్షించుకోవాలనుకున్నకృతిశెట్టి అక్కడ మూడు సినిమాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పాపులర్ యాక్టర్లతో సినిమాలు చేసి.. షూటింగ్స్ పూర్తి చేసినా పలు కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చాయి. తీవ్ర నిరాశలో ఉండిపోయిన కృతిశెట్టి అభిమానుల కోసం వరుసగా ఆ సినిమాలు విడుదలకు రెడీ అయ్యాయి. పై మూడు సినిమాలు ఒకేసారి ఒకే నెలలో విడుదలకు ముస్తాబవుతున్నాయి. ఈ మూడు ప్రాజెక్టులు కూడా డిసెంబర్ నెలలోనే రిలీజ్ కాబోతుండటం విశేషం. కృతిశెట్టి కార్తీతో కలిసి నటిస్తున్న వా వాథియార్, ప్రదీప్ రంగనాథన్ లవ్ ఇన్సూరెన్స్, రవిమోహన్ సినిమాలు డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి.

## నాంపల్లి మండల పరిధిలోని ముష్టిపల్లి,దేవత్ పల్లి గ్రామాల్లో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వాగులు ఉధృతంగా ప్రవహించాయి.



**నాంపల్లి అక్షర కలం ప్రతినిధి :**

సోమవారం ఉదయం నాంపల్లి నుంచి మల్లెపల్లి కి వెళ్లే వాహనాల రాకపోకలు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు వాహనాలు పూర్తిగా స్తంభించిపోయాయి. వాగుల పరివాహక ప్రాంతంలో ఉన్న పంట చేలు పూర్తిగా వరద నీటిలో మునిగిపోయాయి. భారీ వర్షాలకు రైతుల పత్తి, వరి, మిర్చి పంటలు దెబ్బతిన్నాయి. రైతులు తమ పంటలకు నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పంట నష్టం వాటిల్లిన రైతులను సంబంధిత అధికారులు గుర్తించి, ప్రభుత్వం ఆదుకునేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

## అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై)గా ఉద్యోగన్నతి..

### అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుళ్లుగా బాధ్యతలు నిర్వహిస్తూ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై)గా ఉద్యోగన్నతి పొంది ఖమ్మం కమిషనరేట్ కు కేటాయించబడిన పోలీస్ అధికారులు సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా వారిని పోలీస్ కమిషనర్ అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు 57



**సూర్యాపేట అక్టోబర్ 13 అక్షర కలం ప్రతినిధి :**

సోమవారం ఆయన కలెక్టరెట్ సమావేశ మందిరంలో ప్రజవాణి లో పాల్గొని ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నా వాటి పై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నేడు నిర్వహించిన ప్రజవాణి లో భూములకు సంబంధించి 20 ఫిర్యాదులు, డి పి ఓ కి 6,మున్సిపల్ కమిషనర్ లకి 6, స్త్రీ మరియు శిశు సంక్షేమ అధికారికి 4, ఇతర అధికారులకు 21 ఫిర్యాదులు మొత్తం 57 ఫిర్యాదులు వచ్చాయని వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.డిఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు, హౌజింగ్ పి డి సిదార్ధ, డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, డి సి ఓ పద్మ, డి ఇ ఓ అశోక్, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస్, నరసింహారావు , పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,సూపర్టీడెంట్లు,అధికారులు, సిబ్బంది తదితరులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుయ్యారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి**



చిట్యాల మండల పరిధిలో ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చిట్యాల పట్టణ కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని వారు రైతు సంఘం ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన పట్టాలను, కాంటాలు, హమాలీలను ఏర్పాటు చేసి రైతులకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నరసింహ, సిపిఎం నాయకులు బొబ్బిలి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు బాబురావు, చిర్రబోయిన శ్రీశైలం, బండ తిరుమలేష్, రావుల మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## బోర్ వేయించిన భీష్మరాజ్ ఫౌండేషన్ అధినేత, కే. రాజ్ కుమార్ రెడ్డి.

**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్,13.**



నారాయణపేట జిల్లా దామర్ గిద్ద మండలం బాపన్ పల్లి గ్రామంలో బోరు వేయించిన దాత డో కె. రాజ్ కుమార్ రెడ్డి భీమశంకర దేవాలయం ప్రగణం లో ఫౌండేషన్ సభ్యులతో కలిసి బోరు ప్రారంభించిన డో కె.రాజ్ కుమార్ రెడ్డి చైర్మన్ భీష్మ రాజ్ ఫౌండేషన్ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొనారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ రాజ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన కుటుంబరావు సర్వే నెంబర్ 26లో 10 గుంటలు, సర్వే నెంబర్ 28లో 12 గుంటల భూమి వారసత్వంగా తమకు వస్తున్నదని, తన పేరు రికార్డులలో చేర్చి పాస్ పుస్తకం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ చింతకానికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం 48వ డివిజన్ దానవాయిగూడెం పార్క్ ప్రాంతవాసులు, తమ ప్రాంతం నందు సివిల్ కాంట్రాక్ట్ కంపెనీ వారు హెవీ వెహికిల్స్ అధిక లోడుతో రాకపోకల సాగించడం వల్ల రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాసస్తులు ఇబ్బందులకు గురవుతున్నా రని, ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం రోటరీ నగర్ కు చెందిన కే. భవాని






తన కూతురు వివాహానికి సంబంధించి కళ్యాణలక్ష్మీ కోసం దరఖాస్తు చేసుకున్నామని, ఆ దరఖాస్తు పరిశీలించి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వైరా మండలం జంపాలనగర్ మేకలకుంట గ్రామస్తులు ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.టేకులపల్లి గ్రామానికి చెందిన ఆర్. సాకేతచారి తాను 90 శాతం వైకల్యంతో బాధపడుతున్నానని తనకు ఏదైనా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

**ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ,**

జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు..

## ఖమ్మం నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### 10 రోజుల ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ తో నగరంలో మార్పు స్పష్టంగా కనిపించాలి

### నగర వ్యాప్తంగా రోడ్లు, పార్కులు, సెంటర్లు పూర్తిగా శుభ్రం చేయాలి

### తెల్లవారుజామున నగరంలో పారిశుధ్య నిర్వహణ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్






**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

నగరాన్ని మెరుగైన పారిశుద్ధ్య సేవలతో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం తెల్లవారుజామున జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి నగరంలో పర్యటించి, ప్రధాన రహదారులు, పార్కులు, మయూరి సెంటర్, వైరారోడ్, ప్రభుత్వ హాస్పిటల్, ఇల్లందు క్రాస్ రోడ్ సెంటర్ లలో పరిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. చెత్త సేకరించే కార్మికులు, జవాలతో కలెక్టర్ ముచ్చటించారు. సైడ్ డ్రెయిన్లు శుభ్రపర్చాలని, రోడ్డు లో పేరుకపోయిన మట్టి ఎత్తివేయాలని, డివైడర్స్ లోని మొక్కలను కాపాడాలని, పారిశుద్ధ్యం పనులు ముమ్మరంగా చేయాలని సూచించారు. పర్యటనలో బైపాస్ రోడ్, ఎన్టీఆర్ సర్కిల్, శ్రీశ్రీ రోడ్ లలో మరమత్మలు చేసిన గుంతల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మంలో పది రోజులపాటు ప్రత్యేక ప్రణాళికతో పారిశుధ్య డ్రైవ్ ను చేపట్టామన్నారు. నగరంలో మరింత మెరుగ్గా పారిశుధ్య నిర్వహణకు చర్యలు చేపట్టామన్నారు. చెత్తను శుభ్రం చేసి, మురుగునీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రత్యేక డ్రైవ్ రోజువారీ పారిశుధ్య పనులకు దోహదంగా ఉంటుందని అన్నారు. చెత్త తో ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసిన తర్వాత ముందు, ఆ తరువాత తేడాను తెలియజేసేలా ఫోటోలు తీయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు.నగరంలోని ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లలో ఎక్కడ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని, వర్షాల వల్ల పేరుకుపోయిన మట్టి తొలగించాలని అన్నారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ క్రింద శానిటేషన్ నిర్వహించిన ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, అక్కడ ఎటువంటి మార్పు లేకుండా అపరిశుభ్రంగా ఉన్నట్లు తెలిస్తే సంబంధిత జవాన్, ఇతర అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. నగరంలో 15 రోజులలో ప్రధాన రహదారిపై ఎక్కడా గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, ఇఇ కృష్ణలాల్, గ్రీనరీ అధికారిణి రాధిక, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్, జవాన్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. .

## బాల రక్ష భవన్ ద్వారా నాకు డబ్బులు ఇప్పించగలరు

**మూడు సంవత్సరాల నుండి ఆఫీసుకు తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు......**

**బాధితురాలు కిష్టాపురం మహేశ్వరి......**

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 13,**



నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న బాల రక్ష భవన్ కార్యాలయం ద్వారా నాకు డిపాజిట్ చేసిన డబ్బులు ఇప్పించగలరని బాధితురాలు కిష్టాపురం మహేశ్వరి సోమవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ ని కోరుతున్నామ ని సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. బాధితురాలు కిష్టాపురం మహేశ్వరి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..... నారాయణపేట జిల్లా బాల రక్షక భవన్ చైల్డ్ లైన్ ఫీల్డ్ ఆఫీసర్ ఫీల్డ్ రాజకుమార్ ఆఫీసర్ గారు 2022లో మరికల్ వాస్ అయిన వంటి ఒక అమ్మాయిని బాల చైన్ ఫీల్డ్ ఆఫీసర్ గారు మరికెల్లో ఒక అమ్మాయి షాపులో పనిచేస్తున్నంగా అమ్మాయిని ఏజ్ తక్కువ ఉందన్న ఫీల్డ్ ఆఫీసర్ గారు బాల రక్ష భవన్ కి తరలించారు అయితే అమ్మాయి పేరు మీద పదివేల రూపాయలు డిపాజిట్ చేయాలని చెప్పారు అయితే ఆ అమ్మాయి మేజర్ తర్వాత ఆ డబ్బులు తిరిగి ఇస్తామని సార్ చెప్ప అమ్మాయి మేజర్ అయినా తర్వాత డబ్బులు డిపాజిట్ చేసిన డబ్బులు అడిగితే మూడు సంవత్సరాలు నడుస్తున్న తిప్పించుకుంటున్నారు. ఆఫీస్ చుట్టూ గాని డబ్బులు మాత్రం ఇవ్వట్లేదు మరికల్ అమ్మాయి ఒకటే కాదు రోజుకు 20 మంది బాధితులు వచ్చిపోతూ ఉంటారు. ఆఫీసులో మాత్రం ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వరు దీని మీద చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారిని కోరుతున్నాను.

## న్యాయమైన పోరాటానికి ఎస్ఎఫ్ఐ సంఘీభావం

**అక్షర కలం /భద్రాచలం**

భద్రాచలం డైలీ వేజ్ వర్కర్ల న్యాయమైన సమస్యల పై సోమవారం ఐటిడిఏ ముట్టడి కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ భద్రాచలం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో పాల్గొని సంపూర్ణ మద్దతు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ మాట్లాడుతూ.. డైలీ వేజ్ వర్కర్ల జీతాలు తగ్గిస్తూ ప్రభుత్వం జీవో అరవై నాలుగు జారీ చెసినప్పటి నుంచి ముప్పై రెండు రోజుల పాటు డైలీ వేజ్ వర్కర్ల నిరవధిక సమ్మె ఉంటున్నారని వర్కర్లు సమ్మె లో ఉంటే విద్యార్థుల తో వంటలు చేయించడం సరైనది కాదని హెచ్చరించారు. డైలీ వేజ్ వర్కర్ల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించి డైలీ వేజ్ వర్కర్లకు జిల్లా గజట్ ప్రకారంఇరవై ఆరువేల ఎనిమిది వందలు ఇవ్వాలని విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని డిమాండ్ చేశారు.డైలీ వేజ్ వర్కర్ల సమస్యలు పర్కించకపోతే విద్యార్థులతో పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నందు, సురేష్ కుమార్,అనిల్, తరుణ్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.




## సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**అక్షర కలం/భద్రాచలం**



భద్రాచలం మండలంలో ఇండస్ట్రియల్ ఏరియా, అశోక్ నగర్ కొత్త కాలనీ, రాజపేట కాలనీ, శాంతినగర్ కాలనీ, ఎమ్మార్వో ఆఫీస్, పోలీస్ స్టేషన్ నందు పలు అభివృద్ధి పనుల్లో భాగంగా సిసి రోడ్ల శంకుస్థాపనలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు యం ఎల్ ఎ.మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సిసి రోడ్లకు శంకుస్థాపనలు చేయడం జరిగింది. త్వరలోనే రామాలయం టెంపుల్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుంది. లక్షల రూపాయలు నిధులను తీసుకువచ్చి భద్రాచలాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని ప్రతి ఒక్క కాలనీ లోని ప్రజలు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోవినతిపత్రం..కొడాలి శ్రీనివాస్

**అక్షర కలం/ భద్రాచలం**

భద్రాచలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట కి భద్రాచలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఒక వినతి పత్రం అందజేశారు భద్రాచలం నుండి చర్ల వైపు వెళ్లే మార్గం అధిక లోడుతో ఇసుక లారీలు తిరగడం వలన రహదారులు గుంటలు ఏర్పడి ప్రజలు ఈ మార్గంలో ప్రయాణం చేయాలంటే చాలా నరకయాత్రంగా ఉందని తెలుగుదేశం పార్టీ మహబూబాద్ పార్లమెంటు అడక్ సభ్యులు కొడాలి శ్రీనివాసన్, కుంచాల రాజారాం, సొసైటీ అధ్యక్షులు అబ్బినేని శ్రీనివాసరావు, టి డి పి టౌన్ అధ్యక్షులు తాళ్లూరి చిట్టిబాబు, తదితరులు మాట్లాడుతూ భద్రాచలం మరియు దుమ్ముగూడెం చర్ల వెళ్లే మార్గం ఈ లారీలు అధిక లోడుతో వెళ్ళటం వలన గుంటలు ఏర్పడి ప్రయాణికులకు తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయని పేషెంట్లు భద్రాచలం రావాలంటే చాలా ఇబ్బంది గురవుతున్నారు అట్లాగే అంబులెన్సు వారికి కూడా వీరు దారి ఇవ్వకుండా అటువైపు ఇటువైపు లారీలు పార్కింగ్ చేయడం వలనతీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయని కాబట్టి అట్టి వాహనదారులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని తక్షణమే రోడ్లు మరమ్మత్తు చేయవలసిందిగా వారిని కోరి విజ్ఞప్తి చేశారు అట్లాగే స్థానిక శాసనసభ్యుల డాక్టర్ తెల్ల వెంకటరావు కి కూడా ఈ విషయంలో సంబంధించిన అధికారులతో మాట్లాడి ఈ రోడ్డు మరమ్మతులు ఈ అధిక లారీలు చెత్త పరమైన చర్యలు తీసుకోవాలని ఒక పత్రిక ప్రకటన కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాజమండ్రి అచ్యుత రావు చినిగిరి చిట్టిబాబు కొడాలి చంటి గున్నం రమేష్ కానమిల్లి రాఘవ కొండవీటి చిరంజీవి న్యాయవాదులు ఉజ్జగిరి రవితేజ వలవల సురేష్ బాబు కొత్తపల్లి రాంబాబు, కారం రమేష్, సోయం కామేష్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా అన్ లైన్ వ్యాసరచన పోటీలు

## రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13:

పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీస్ సిబ్బందిని స్మరించుకుంటూ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ నిర్వహించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలిపారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 లోగా సమర్పించాలని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయి కి ఎంపిక చేయడం జరుగుతుందని, రామగుండం పోలీస్ కమీషనరేట్ స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా,రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి, బహుమతులు పొందాలని సూచించారు. డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు అను అంశం పై వ్యాస రచన పోటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోటీలో పాల్గొనే విద్యార్థులు లింక్ ను ఓపెన్ చేసి, పేరు, విద్యార్హత ఇతర వివరాలు నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా వ్యాసాన్ని పేపర్‌పై రాసి, దానిని చిత్రం (ఫోటో) లేదా పిడిఎఫ్ ఫార్మాట్‌లో (500 పదాలు మించకూడ) అప్‌లోడ్ చేసి, సబ్మిట్ చేయాలని తెలిపారు.

# దహన సంస్కారాలకు రూ. 20 వేల ఆర్థిక సహాయం.



అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్,13.

నర్వ : నర్వతహసిల్దార్ కార్యాలయంలో పనిచేసే సహ ఉద్యోగి అకాల మరణంతో తోటి ఉద్యోగులు అంతిమ సంస్కారాల కోసం కార్యాలయం తరఫున రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. నర్వ మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా అటెండర్ గా పనిచేస్తున్న మునిస్వామి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. తోటి ఉద్యోగి మరణ వార్త తెలుసుకున్న సహ ఉద్యోగులు మృతుడి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి ఆర్థిక సహాయాన్ని అందించారు. తమ మేలు కోరిన వ్యక్తి అకాల మరణం బాధాకరమన్నారు.

# ప్రజావాణికి 21 ఫిర్యాదులు



అక్షర కలం/ నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్, 13.

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రజావాణి హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 21 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, కలెక్టరేట్ ఏవో జయసుధ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

నల్లగొండ అక్టోబర్ 13 అక్షర కలం ప్రతినిధి :

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా



పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

# నందికొండ మున్సిపాలిటీ పరిధిలో మూలనపడ్డ చెత్త సేకరణ వాహనాలు

## రోడ్లపై పేరుకుపోయిన చెత్తతో అవస్థలు పడుతున్న కాలనీవాసులు

## నిధుల లేక సమస్యల వలయంలో నందికొండ మున్సిపాలిటీ

అక్షర కలం నాగార్జునసాగర్ ప్రతినిధి

నందికొండ మున్సిపాలిటీ పరిధిలో గత కొన్ని రోజులుగా మున్సిపాలిటీ చెత్త సేకరణ వాహనాలు వార్డులలోకి రాకపోవడంతో వీధులలో చెత్త పేరుకుపోయింది. ఒకపక్క వర్షాలు పడుతుండడంతో చెత్త తడిసి దుర్వాసన వెదజల్లుతుంది. వర్షాకాలం కావడం, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న మున్సిపల్ అధికారులు చెత్తను తరలించడం లేదని,పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో ప్రజలు రోగాల బారిన పడి ఇబ్బందులు పడుతున్న అధికారులలో చలనం లేదని ప్రజలు వాపోతున్నారు. వర్షాకాలం ప్రారంభమైన ఇప్పటివరకు దోమల నియంత్రణకు ఫాగింగ్ కార్యక్రమం మొదలుపెట్టలేదని, దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు





విజృంభిస్తున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని నందికొండ వాసులు కోరుతున్నారు.

## డీజిల్ లేక నిలిచిపోయిన చెత్త సేకరణ వాహనాలు

నందికొండ మున్సిపాలిటీ 12 వార్డులకు కలిపి నాలుగు చెత్త సేకరణ వాహనాలు ఉండగా రెండు చెత్త సేకరణ వాహనాలు మెయింటెనెన్స్ సరిగా లేక మూలనపడ్డాయి. మిగిలిన రెండు చెత్త సేకరణ వాహనాలకి డీజిల్ లేక పక్కన పెట్టారు. కొన్ని రోజులు మున్సిపాలిటీకి చెందిన ట్రాక్టర్లతో మెయిన్ బజార్లలో చెత్తను సేకరించిన ట్రాక్టర్లలో కూడా డీజిల్ లేక పక్కన పెట్టారు. పెట్రోల్ బంకులలో బకాయిలు పెరిగిపోవడంతో మున్సిపాలిటీ వాహనాలకు డీజిల్ కొట్టట్లేదని వినికిడి. పారిశుద్ధ్య కార్మికులకు సైతం మూడు నెలలుగా జీతాలు లేక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి నందికొండ మున్సిపాలిటీకి నిధులు కేటాయించి నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఖమ్మం నగరం టేకులపల్లి ఐ.టీ.ఐ కాలేజ్ లో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభోత్సవం చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

తెలంగాణ యువత ప్రపంచీకరణ తో పోటీ పడేలా సీఎం రేవంత్ రెడ్డి ఏ.టీ.సీ లకు శ్రీకారం చుట్టారు డిగ్రీలుంటే సరిపోదు మారుతున్న కాలానికి తగ్గట్టుగా వృత్తి నైపుణ్యం నేర్చుకోవాలి దశాబ్దాల కాలంనాటి సిలబస్ కాకుండా ఆధునిక టెక్నాలజీ తో పాఠ్య ప్రణాళిక ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సింగరేణి.. పవర్ ప్లాంట్స్ నవభారత్ స్పాంజ్ ఐరన్.. గ్రానైట్ పరిశ్రమ ల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు

స్కిల్డ్ అభ్యర్థులు కోసం పారిశ్రామిక యాజమాన్యాలు ఎదురు చూస్తున్నారు రానున్న రోజుల్లో స్కిల్ యూనివర్సిటీ తో తెలంగాణ ఖ్యాతి పెరగనుంది.

# దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హోమియోపతి వైద్యం ఉత్తమం...జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13:

దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హోమియోపతి వైద్యం మెరుగైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ ఆయుష్ పథకం క్రింద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హోమియోపతి వైద్య శిబిరంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా డా, అనిత, వైద్య శిబిరం ఇంచార్జ్ డా, స్పందనలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారతీయ వైద్య విధానం ఎన్నో దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, దీర్ఘకాలిక వ్యాధుల



నియంత్రణలో హోమియోపతి మెరుగైన వైద్య విధానం అని తెలిపారు. ఆయుర్వేదం, యునాని, అల్లోపతి లాంటి అనేక ప్రత్యామ్నాయ వైద్య విధానాల ద్వారా వ్యాధులను నియంత్రించవచ్చుని, మధుమేహం, రక్తపోటు, ఇతర దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హోమియోపతి మెరుగైన ఫలితాలను ఇస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా జాతీయ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. హోమియోపతి వైద్యం తక్కువ ఖర్చుతో కూడుకుందని, మందుల వినియోగం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని తెలిపారు. మీడియా ద్వారా ప్రజలందరికీ అవగాహన కల్పించి శిబిరాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# కే.కే ఓ.సీ.పీ ని సందర్శించిన డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ ) కె. వెంకటేశ్వర్లు





అక్షర కలం, మందమర్రి/ చెన్నూర్ అక్టోబర్ 13:

డైరెక్టర్ (పి అండ్ పి) కే. వెంకటేశ్వర్లు, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ తో కలిసి కే.కే ఓ.సీ.పీ.ని సోమవారం సందర్శించారు. ప్రాజెక్టు స్థితిగతులపై అధికారుల నుండి వివరాలు తెలుసుకొని, అనంతరం పీవోబీ ప్లాంట్, వ్యూ పాయింట్‌ను సందర్శించి మైనింగ్ కార్యకలాపాలను పరిశీలించారు. కేకేఓసీపీకి చెందిన కన్వేయర్ ఆపరేటర్ దొమ్మటి రవీందర్ కుమారుడు దొమ్మటి ప్రవీణ్ కుమార్ ఎక్సైజ్ శాఖలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (గ్రూప్%-×%) పోస్టుకు ఎంపికైన సందర్భంగా డైరెక్టర్ ఆయనను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృషి, పట్టుదలతో ఏదైనా సాధ్యమని, ఈ విజయాన్ని అందరూ ఉద్యోగులు, కార్మికులు ప్రేరణగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కే.కే ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. మల్లయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్. వెంకటవంశిధర్, మేనేజర్ కె. రామరాజు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి జూనియర్ నెట్ బాల్ క్రీడల్లో నల్లగొండ జిల్లా క్రీడాకారుల ప్రతిభ

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా జట్టును అభినందించిన ఎస్జీఎఫ్ సెక్రటరీ - దగ్గుపాటి విమల

అక్షర కలం నాగార్జునసాగర్ ప్రతినిధి..

తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ నెట్ బాల్ పోటీలు మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు స్టేడియంలో ఈనెల 9, 10, 11 వ తేదీల్లో జరిగాయి. 28 జిల్లాల జట్లు ఈ పోటీలలో






పాల్గొనగా నల్లగొండ జిల్లా నెట్ బాల్ క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరచగా వారిని ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ దగ్గుపాటి విమల అభినందించారని, నల్లగొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ జె కిరణ్ కుమార్ తెలిపారు. బాలికల విభాగంలో నల్లగొండ జిల్లా జట్టు ట్రెడిషనల్ నెట్బాల్ టోర్నమెంట్ నందు ద్వితీయ స్థానం, ఫాస్ట్ 5 టోర్నమెంట్ నందు ద్వితీయ స్థానం లో నిలువగా, బాలుర విభాగంలో నల్లగొండ జిల్లా జట్టు ఫాస్ట్5 టోర్నమెంట్ లో తృతీయ స్థానంలో నిలిచారని కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలలో పాల్గొన్న నల్లగొండజిల్లా క్రీడాకారులు అందరికీ అభినందనలు తెలిపిన కిరణ్ కుమార్, భవిష్యత్తు నెట్ బాల్ టోర్నమెంట్ లలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి నల్లగొండజిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నానని తెలిపారు.

# హర్యానాలో ఐపీఎస్ అధికారి ప్రాణం తీసిన కుల వివక్షపై తెలంగాణ ఎస్సీ నాయకులు యేకుల సురేష్ తీవ్ర ఖండన.

**కుల వివక్షకు కారణమైన అధికారులను కఠినంగా శిక్షించాలి.**

**ప్రతి ఒక్కరూ ఈ కుల వివక్షను గట్టిగా ఖండించాలి.**

**కుల వివక్షపై శిక్షలు కఠినంగా అమలుచేసి సమాజంలో వివక్ష పై మార్పు తీసుకురావాలి.**

**తెలంగాణ షెడ్యూల్ క్యాస్ట్ నాయకులు యేకుల సురేష్ డిమాండ్.**

**అక్షర కలం, కొండమల్లేపల్లి.**



కొండమల్లేపల్లి,భారతదేశంలో కుల వివక్ష ఎంత దారుణంగా, వ్యవస్థీకృతంగా ఉందో తెలియజేసే సంఘటన హర్యానాలో చోటుచేసుకుంది. సీనియర్ ఐపీఎస్ అధికారి పూర్ణ్ కుమార్, ఉన్నతాధికారుల కుల వివక్ష, వేధింపులను తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై తెలంగాణ షెడ్యూల్ క్యాస్ట్ నాయకులు యేకుల సురేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దారుణమైన కుల దురహంకారాన్ని, వివక్షను యేకుల సురేష్ గట్టిగా ఖండించారు. "కుల వివక్ష మానవత్వాన్ని దహించేస్తోంది. ఉన్నత చదువులు చదివి, తమతో సమాన స్థాయికి ఎదిగితే సహించలేక, అహం అడ్డువచ్చి, ఒక పోలీసు ఉన్నతాధికారి ప్రాణాన్ని కుల దురహంకారం బలి తీసుకుంది" అని సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. యూనిఫామ్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసిన ఒక సీనియర్ ఐపీఎస్ అధికారి బతుకునే కులోన్మాదం బలి కోరిందని, ఇది దేశమంతా సిగ్గుపడాల్సిన దారుణం అని ఆయన అన్నారు. "పాలకులు బాధ్యత వహించాల్సిన అమానుషమిది. డీజీ ర్యాంక్‌కి ఎదిగిన అధికారిని కుల దురహంకారం కరుడుకట్టిన నేరస్తుడిలా వెంటాడింది. సిన్సియర్‌గా ఉండడమే కాకుండా, తాము చిన్నచూపు చూసే వర్గం నుంచి వచ్చిన వ్యక్తి ఉన్నత హోదాలో ఉండడాన్ని కొందరి అహం తట్టుకోలేకపోయింది" అని సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పూరణ్ కుమార్ లాంటి నిజాయితీపరుడు 24 ఏళ్ల సర్వీస్‌లో ఎంత మానసిక సంఘర్షణకు గురై ఉంటారు? ఇన్నేళ్ల పోరాటం తరువాత కూడా మార్పు కనిపించకపోవడంతోనే ఆయన మరణ వాంగ్మూలం రాసి కుతంత్రపు లోకం నుంచి నిష్క్రమించారు. "కులాన్ని అడ్డుపెట్టుకుని, వేధింపులకు గురిచేసి, ఒక అధికారి ఆత్మహత్యకు దారితీసిన ఉన్నతాధికారులను వెంటనే గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వారిని కఠినంగా శిక్షించి కుల వివక్షలు లేని సమాజాన్ని ఏర్పరిచేలా ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. లా అండ్ ఆర్డర్ కాపాడాల్సిన పోలీసు వ్యవస్థలోనే కుల వివక్ష ఈ స్థాయిలో ఉంటే, ఇక మిగిలిన ప్రభుత్వ శాఖల్లో, సమాజంలో అది ఎంత వికృత స్థాయిలో ఉందో ఊహించలేమని యేకుల సురేష్ అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కుల వివక్షను గట్టిగా ఖండించాలని, సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# - ఏడుపాయల్లో మహిళపై జరిగిన ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు...

**కొల్చారం, అక్టోబర్ 13 (అక్షర క లం):-**



మెదక్ జిల్లా కొల్చారం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏడుపాయల వద్ద మొదటి వంతెన సమీపంలోని వెంచర్‌లో జరిగిన మహిళా హత్య సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, స్వయంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీ ఈ ఘటనపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, హత్య చేసిన నిందితులను గుర్తించి పట్టుకునేందుకు వేగవంతమైన దర్యాప్తు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంలో మెదక్ డి.ఎస్.పి ప్రసన్న కుమార్ సీసీస్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, కొల్చారం ఎసై మహమ్మద్ మోహినొద్దీన్ సిబ్బంది ఉన్నారు.

## ఇసుక తవ్వకాలకు సంబంధించి వివిధ శాఖలు సమర్పించిన నివేదికలను క్రోడీకరించి నల్గొండ జిల్లాకు సంబంధించి రూపొందించిన జిల్లా సమగ్ర నివేదికను వెబ్సైట్ లో పొందుపరిచినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు .

**నల్లగొండ, అక్టోబర్ 13 అక్షర కలం, ప్రతినిధి:**



జిల్లాలోని ఇసుక తవ్వకాలకు సంబంధించి సాంకేతిక శాఖలైన నీటిపారుదల,గనులు, భూగర్భ జల వనరులు ,టీఎస్ ఎంఐడిసి, అటవీ, రెవెన్యూ, ముఖ్య ప్రణాళిక అధికారి శాఖల నుండి ఇసుక తవ్వకాలపై నివేదికలను కోరడం జరిగిందని ఈ మేరకు ఆయా శాఖలు సమర్పించిన నివేదికలన్నింటిని పూర్తిస్థాయి జిల్లా సమగ్ర నివేదికగా గా మార్చి పైన పేర్కొన్న వెబ్సైట్లో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు.వెబ్ సైట్ లో ఉంచిన జిల్లా సమగ్ర నివేదికపై ఏవైనా సందేహాలు ,సలహాలు అభ్యంతరాలు ఉంటే తేదీ 25.10.2025 లోగా మెయిల్ కు పరిశీలనకు పంపవలసిం దిగా కలెక్టర్ కోరారు.

## మండల ప్రత్యేక అధికారులు మండలాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ అక్టోబర్ 13 అక్షర కలం ప్రతినిధి:

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. ప్రత్యేక అధికారులు అన్ని కేజీబీవీలు, మోడల్ పాఠశాలలను తనిఖీ చేయాలని, అలాగే మండల స్థాయిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పనులను సైతం పర్యవేక్షించాలని చెప్పారు. పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించి నమోదును పెంచాలని డీఈవో బిక్షపతిని ఆదేశించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్మిస్తున్న వికలాంగుల ధ్రువపత్రం జారీ కేంద్రం పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని డిఆర్డిఓ శేఖర్ రెడ్డిని ఆదేశించారు. ఇటీవల కాలంలో గుండె జబ్బులతో అనేకమంది మరణిస్తున్నారని, ఇందుకు గాను వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జిల్లా వ్యాప్తంగా సిపిఆర్ పై అవగాహన శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ ను ఆదేశించారు . జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సిపిఆర్ పై అవగాహన కై ఈ నెల 13 నుండి 17 వరకు సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఆయా శాఖల ద్వారా అవసరమైన వారి పేర్లను పంపిస్తే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సిపిఆర్ ప్రాధాన్యత ,గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ ద్వారా ప్రథమ చికిత్స అందించే అంశంపై రూపొందించిన ప్రతిజ్ఞను సమావేశానికి హాజరైన వారందరితో చేయించారు.ఈ నెల 24 లోగా జిల్లాలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు పంపించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ జిల్లా అధికారులతో కోరారు . మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,ఇన్చార్జి డిఆర్ఓ వై .అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ పి డి రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు ఉన్నారు.కాగా ఈ సోమవారం 90 మంది వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను సమర్పించగా, అందులో 45 రెవెన్యూ శాఖకు సంబంధించి రాగా, మరో 45 వివిధ శాఖలకు వచ్చాయి.

# బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చాలి- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్,13.**




నారాయణ పేటను బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. బాల్య వివాహ ముక్త భారత్ లో యాక్సెస్ టూ జస్టిస్, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామ్యంతో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో విజన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచార బోర్డులను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్ పాల్గొన్నారు. అనంతరం విజన్ ఎన్ జీ వో సమన్వయ కర్త రవి కుమార్ మాట్లాడుతూ.. భారతదేశంలో 450 జిల్లాలో పనిచేస్తున్న 250 కీ పైగా ఎన్ జి ఓ లు, ప్రభుత్వంతో పాటు ఇతరుల మద్దతు తో గత రెండేళ్లుగా దాదాపు 4 లక్షలు బాల్య వివాహాలు నిరోధించడంలో సహాయపడిందన్నారు. అలాగే గ్రామాల లో, పట్టణాలలో బాల్య వివాహాలు నిర్వహించ వద్దని, పూజారులకు, ఫాస్టర్ మరియు ఇమామ్ లకు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. నారాయణపేట జిల్లా బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చాలనే లక్ష్యంతో తమ సంస్థ పని చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో , జిల్లా ప్రాజెక్టు అసోసియేట్ నరేష్, కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్స్ రమేష్, స్వప్న పాల్గొన్నారు.

# జర్నలిస్టు వెంకటకృష్ణ మృతికి టి జె ఎఫ్ ఘన నివాళి

## మంచి మిత్రుని కోల్పోయాం టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం: స్కై లైన్ దినపత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్, టి యు డబ్ల్యూ జే టీజేఎఫ్ ఖమ్మం నగర ఉపాధ్యక్షులు వి. వెంకట కృష్ణారావు (50) ఆదివారం రాత్రి తీవ్రమైన గుండె నొప్పితో మృతి చెందారు. గుండె నొప్పి రావడంతో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు వెంకటకృష్ణను ఆస్పత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. జర్నలిస్టు వెంకటకృష్ణ మృతి వార్త సమాచారం తెలుసుకున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జర్నలిస్టుల బృందం సోమవారం శ్రీనగర్ కాలనీలోని మృతుని నివాసానికి వెళ్లి వెంకటకృష్ణ భౌతిక కాయం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా టీజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమం కోసం జరిగిన అనేక ఆందోళన కార్యక్రమాలలో వెంకటకృష్ణ ముందుండి జర్నలిస్టుల శ్రేయస్సు కోసం చురుకుగ పని చేసిన వ్యక్తి అని, ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉంటూ మంచి పేరును సంపాదించుకున్నారని, నిబద్ధత కలిగిన జర్నలిస్టుగా గుర్తింపు పొందిన వెంకటకృష్ణ భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు తీవ్ర ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జర్నలిస్టు వెంకటకృష్ణ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, ఉపాధ్యక్షులు వనం నాగయ్య, మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, 6టీవీ స్టాఫ్ రిపోర్టర్ కె . హరీష్ ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి,ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యల్లమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సంతోష్, బివైగిరి, ఉల్లోజు రమేష్, జర్నలిస్టు నాయకులు కాపర్తి నరేందర్, పానకాలరావు,ప్రభాకర్ రెడ్డి, సాయి, మురళి, నరసింహారావు, పి సి డబ్ల్యూ నరేష్, సాక్షి హుస్సేన్, కళ్యాణ్, ఐకాన్ న్యూస్ లక్ష్మణ్, తోట గణేష్, సి కె న్యూస్ ఉపేందర్, ఐజెయు నాయకులు నామ పురుషోత్తం, శీలం శ్రీనివాస్, మేడి రమేష్, నరసయ్య, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# నల్ల నేలపై విప్లవాల రాగాలు పలికించిన నేత గుండా మల్లేష్

## లారీ క్లీనర్ నుండి ఎమ్మెల్యే వరకు ఆయన ప్రస్థానం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13:**




నల్ల నేలపై విప్లవాల రాగాలు పలికించిన నేత, బెల్లంపల్లి శాసనసభ నియోజకవర్గ తొలి ఎమ్మెల్యే గుండా మల్లేష్ అని జిల్లాలోని తాండూరు మండల సిపిఐ కార్యదర్శి కొండు బానేష్ తెలిపారు. జిల్లాలోని తాండూరు మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో సోమవారం గుండా మల్లేష్ 5వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గుండా మల్లేష్ చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బానేష్ మాట్లాడుతూ, తాండూరు మండలం రేచని గ్రామంలో జన్మించిన గుండా మల్లేష్ రాజకీయ అరంగేట్రం పోరాటాలతోనే ప్రారంభమైందని తెలిపారు. 1967-68లో బెల్లంపల్లిలో లారీ ట్రాన్స్ పోర్ట్ లో క్లీనర్ కం డ్రైవర్ గా పనిచేసి ఆయన వేతనాలు కొరకు జరిగిన ఉద్యమానికి నాయకత్వం వహించారని గుర్తు చేశారు. అనంతరం కొద్ది రోజులు సింగరేణి కార్మికుడిగా విధులు నిర్వహించిన ఆయన సిపిఐ లో చేరి, పూర్తిస్థాయిగా పనిచేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పేదల పక్షాన అనేక భూ పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. అనాటి నుండి ఆయన ఊపిరి ఉన్నంతవరకు ఉద్యమాలే ఊపిరిగా పనిచేశారని కొనియాడారు. తొలిసారిగా 1978లో ఆసిఫాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలై అనంతరం 1983, 1985,1994లో జరిగిన ఎన్నికల్లో ఆయన ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అదేవిధంగా 2009లో నూతనంగా ఏర్పడిన బెల్లంపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గెలుపొందారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలోనూ ఆయన చెరగని ముద్ర వేశారన్నారు. సిపిఐ శాసనసభ పక్ష నేతగా తెలంగాణ వాణిని ఢిల్లీలో బలంగా వినిపించారని, శ్రీకృష్ణ కమిటీ ముందు తెలంగాణ వాదనను బలంగా వినిపించారని తెలిపారు. సిపిఐ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ లో చురుగ్గా పనిచేసిన ఆయన అంచలంచెలుగా జాతీయస్థాయిలో రాణించారన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన గుండా మల్లేష్ అనేక బాధ్యతలు నిర్వర్తించారన్నారు. అసంఘటిత, సంఘటిత రంగ పోరాటాల్లో తనదైన పాత్ర పోషించారని, రైతాంగ సమస్యల సాధనకై ఆయన రాష్ట్రంలో అనేక జిల్లాలో జరిగిన పోరాటాలలో పాల్గొన్నారని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా వ్యవహరించే ఆయన తన ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరి కష్టాలు తెలుసుకొని, అక్కడికక్కడే వాటిని పరిష్కరించేవారన్నారు ఎన్నికలయ్యాక పార్టీల. ఎన్నికలు అయ్యాక పార్టీల గురించి ఆలోచించవద్దని, ప్రజల సంక్షేమమే ధ్యేయం కావాలని చెప్పేవారని తెలిపారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన గుండా మల్లేష్ ఏనాడు హంగు అర్భాటాలకు పోకుండా అవినీతికి అమడ దూరంలో సాదాసీదా జీవనం గడపిన గొప్ప నాయకుడని కొనియాడారు. కార్మిక, కర్షక, గిరిజన, మహిళల సమస్యలపై పెద్ద ఎత్తున పోరాడిన సిపిఐ నాయకుడు గుండా మల్లేష్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాండూరు మండల సహాయ కార్యదర్శి నరాల ప్రహ్లాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వాసాల నాగరాజు, కోశాధికారి పట్టి శంకర్, నీలాయ పల్లి గ్రామ కార్యదర్శి ఎడ్ల గోపాల్, చంద్రపల్లి గ్రామ కార్యదర్శి కొండు సాయికుమార్, బోయపల్లి గ్రామ కార్యదర్శి ఎలిగేటి భీమేష్, కిష్టంపేట గ్రామ కార్యదర్శి మీసాల సన్యాసి, తాండూరు గ్రామ కార్యదర్శి కరువేన కళావతి, నాయకులు ఇందారపు పోషం, ముత్తె శంకర్, ఎడ్ల బాపు, కాలువ రాగులయ్య, నామని లక్ష్మయ్య, కమ్మరి చంద్రయ్య, బొంతల భూమయ్య, ఎడ్ల రాజేష్, ఎండి సలీం, పొట్ట భీమక్క, ధర్మరాజుల కృష్ణవేణి, వి లక్ష్మీ, సరిత, ఉప్పుట్ల రాజమ్మ, ప్రవళిక, భారతి, పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

## ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13:**



జిల్లాలోని మందమర్రి పట్టణ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గల మీ సేవ కేంద్రం నిర్వాహకులు ప్రజలను ఇబ్బందుల గురిచేస్తున్నారని వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష పార్టీ నాయకులు, యువ నాయకులు, సోషల్ మీడియా వారియర్లు కోరారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ, పట్టణ ప్రాంత ప్రజలకు పౌర సౌకర్యాల సేవలు నిమిత్తం మీసేవ కేంద్రానికి వస్తున్న విద్యార్థులను, యువకులను, వృద్ధులను అవహేళన చేస్తూ, ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తూ, ప్రజలకు తెలియని విషయాల గురించి సలహాలు సూచనలు ఇవ్వకపోగా, వారిని బెదిరిస్తూ, సమయపాలన పాటించకుండా మీసేవ కేంద్రం మేనేజర్ ఉపేందర్, ఇంచార్జ్ జనార్దన్ లు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సానుకూలంగా స్పందించి, తగు విచారణ నిర్వహించి, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అఖిల పక్ష పార్టీల నాయకులు, యువ నాయకులు ఆకారం రమేష్, బండి శంకర్, సతీష్, కత్తి రమేష్, సోత్కు ఉదయ్, సీపెల్లి సాగర్, రాయబారపు కిరణ్, చిప్పకుర్తి శశిధర్, మహేష్ లు పాల్గొన్నారు.

# గర్భిణీ బాలింతలు పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి

### మల్లె పల్లి సిడిపిఓ కత్తిజ బేగం






**నల్లగొండ అక్టోబర్ 13 అక్షర కలం ప్రతినిధి :**

పోషణ మాసం సందర్భంగా కొండమల్లేపల్లి ప్రాజెక్టు పరిధిలోని కొందల పాడు రైతు వేదిక లో అంగన్వాడి టీచర్ల సమక్షంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పోషకాహారం ఆరోగ్యం పరిశుభ్రత కల్లులకు అవగాహన కల్పించారు. పోషక లోపాన్ని తగ్గించేందుకు చిరుధాన్యాలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, స్వచ్ఛమైన నీటిని త్రాగాలని, పుట్టిన బిడ్డలకు ముర్రుపాలు తాపాలని అన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, పిల్లలకు వెల్ బేబీ షో లు నిర్వహించి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగేశ్వరరావు, ఎం ఓ ఉషారాణి, ఏపీఎం యాదయ్య, సూపర్వైజర్ సువర్ణ, సిబ్బంది, ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు ఆయాలు, గర్భిణీలు, పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని రహదారిపై నిరసన



**అక్షర కలం, మందమర్రి/ చెన్నూరు అక్టోబర్ 13:**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు హైకోర్టు స్టే నేపథ్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు మందమర్రి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం బీసీ సంక్షేమ సంఘం నాయకులు పట్టణంలోని మార్కెట్ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిళ్ళ శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు ముదారపు శేఖర్ లు మాట్లాడుతూ, ఉత్పత్తి, ఉత్పాదక కులాలుగా ఉన్న బీసీలను ఎన్నో ఏళ్లుగా అణిచివేస్తూ, బీసీల హక్కులను కాలరాస్తున్న అగ్రవర్ణాల కుట్రలు ఇకనైన మానుకుని బీసీల హక్కుల కోసం పోరాడుతున్న వారికి మద్దతు ఇవ్వాలని వారు కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా విద్య, ఉద్యోగ, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించినపుడే బీసీ రాజ్యాధికారం సాధ్యమవుతుందని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని కోరారు. తెలంగాణ ఉద్యమ స్పూర్తితో బీసీ హక్కుల కోసం ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని, బీసీ హక్కుల కోసం అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు తడిగొప్పుల రవిరాజా, మద్ది వేణుగోపాల్ గౌడ్, మహారాజుల సంపత్, ఎండి. కలీం, శంకర్, జమల్పూరి సత్యనారాయణ, యోగానంద రావు, యూత్ నాయకులు అరకటి రవీందర్, ముష్కే అఖిల్, శ్రావణ్ కుమార్, చీర్ల రాజు, ఎండి. వసీం, పున్నం రాజు, ఓమేశ్వర్, కళ్యాణ్, నవీన్, నెల్లి వీరయ్య, బల్ల శంకర్, రమేష్, దయ్యాల సదయ్య, జక్కుల రాజం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# "ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ లో బేసిక్ కంప్యూటర్ స్కిల్స్ పైన సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం"

**అక్షర కలం/ ప్రతినిధి:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ లో ఈరోజు కామర్స్ డిపార్ట్మెంట్ మరియు కంప్యూటర్ అప్లికేషన్స్ డిపార్ట్మెంట్స్ సంయుక్తంగా బేసిక్ కంప్యూటర్ స్కిల్స్ సర్టిఫికెట్ కోర్సుని ప్రారంభించడం జరిగింది. ఈ కోర్సు కాలపరిమితి రెండు నెలలు. ఈ కోర్సులో చేరే విద్యార్థిని విద్యార్థులు 300 రూపాయలు చెల్లించి నేర్చుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ మరియు కోర్సు డైరెక్టర్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్ ముఖ్య అతిథిగా, మోడల్ స్కూల్ హుస్నాబాద్ ప్రిన్సిపల్ విశ్వనాథ్ ప్రత్యేక అతిథిగా విచ్చేసి విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కంప్యూటర్స్ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచుకోవడం వల్ల ఉద్యోగం అవకాశాలను మెరుగు పరచుకోవాలని పేర్కొన్నారు, విద్యార్థులు ఒక ఆశయాన్ని ఏర్పరచుకొని దానికోసం నిరంతరమైన శ్రమ చేయడం వల్ల జీవితంలో అనుకున్నది సాధించగలుగుతారని పేర్కొన్నారు. బేసిక్ కంప్యూటర్ స్కిల్స్ ప్రోగ్రాంలో భాగంగా ఎమ్మెస్ వర్డ్, ఎంఎస్ ఎక్సెల్, ఎమ్మెస్ పవర్ పాయింట్, రెస్యూమే ప్రిపరేషన్ మొదలగు విషయాలను విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందని కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ వొడ్నాల చంద్రమౌళి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ విద్యార్థులు, గవర్నమెంట్ జూనియర్ కళాశాల విద్యార్థులు, అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# బెల్ట్ షాపుల నిర్మూలన, మహిళా సాధికారతే మా ఉద్దేశం

**నల్లగొండ, అక్టోబర్ 13 అక్షర కలం ప్రతినిధి:**





ఎవరిని ఇబ్బంది పెట్టాలని కాదు, నియోజకవర్గ ప్రజలు, యువత మద్యం మత్తును వదిలి ఆర్థికంగా ఎదగాలని నా కోరిక అనికోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాటలను గౌరవిస్తూమని మునుగోడు నియోజకవర్గ ముఖ్య నాయకులు వినతి పత్రాన్ని నల్గొండ ఎక్సైజ్ సూపరిండెంట్ కు అందజేశారు..ఈ సందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతూ..... రాష్ట్రవ్యాప్తంగా నూతన వైన్ షాపులకు టెండర్ల ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైన్ షాపులకు టెండర్లు వేసే వారికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కొన్ని సూచనలు చేశారు... నియోజకవర్గంలో ఇప్పటికే విచ్చలవిడిగా మద్యం అందుబాటులో ఉన్న నేపథ్యంలో బెల్ట్ షాపుల నిర్మూలన ఉద్యమం చేపట్టి గ్రామాలలో బెల్ట్ షాపులు లేకుండా చేసిన మునుగోడు ఎమ్మెల్యే.. మరో అడుగు ముందుకేసి నూతన వైన్ షాపులను దక్కించుకుంటున్నవారికి కొన్ని విన్నపాలు చేశారు... మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా వైన్ షాపులను దక్కించుకునే వారు లిఊరి బయట మాత్రమే వైన్ షాపులను పెట్టుకోవాలని, సిట్టింగు లేకుండా చూసుకోవాలని, బెల్ట్ షాపులకు మద్యం విక్రయించొద్దని, వైన్ షాపుల యజమానులు సిండికేట్ గా మారుద్దని , మద్యాన్ని సాయంత్రం 4:00గంటల నుండి రాత్రి 9:00 గంటలకు మాత్రమే విక్రయించుకోవాలని సూచిస్తున్నారు... ఈ నిర్ణయం ఎవరిని ఇబ్బంది పెట్టడానికి కాదని నియోజకవర్గ ప్రజలు యువత మద్యం మత్తు వదిలి ఆర్థికంగా ఎదగాలనేది నా కోరిక అంటూనే.. ఈ ప్రయత్నం వల్ల ప్రజల ఆరోగ్యం బాగుపడితే వారి జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని, ఇంట్లో యజమాని తాగకుండా ఉంటే మహిళలు ఆర్థికంగా సాధికారత సాధిస్తారని అందుకే ఇటువంటి సూచనలు చేస్తున్నామని తెలిపారు... తాను త్రాగుడికి వ్యతిరేకం కాదని, ఉదయం నుండి సాయంత్రం వరకు అదే పని మీద తాగుతూ తాగుడుకు బానిసలుగా మారుతున్న విధానానికి వ్యతిరేకం అన్నారు.. ఉదయం నుండి సాయంత్రం వరకు పనిచేసుకోవాలని దాని తర్వాత తాగుడు గురించి ఆలోచించాలని మునుగోడు నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామాలలో పర్యటిస్తున్న సందర్భంలో యువత తాగుడుకు బానిసై విచక్షణా రహితంగా ప్రవర్తించడం చూశానని, ఎంతోమంది యువకులు 30 ఏళ్ల లోపు వారే తాగుడుకు బానిసై చనిపోతే మహిళలు చిన్నతనంలోనే భర్తను కోల్పోయి ఆ కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని తమ పిల్లలను పోషించడానికి వారు పడరాని పాట్లు పడుతున్న ఆవేదనలో నుండి వచ్చిన నిర్ణయమే బెల్ట్ షాపుల నిర్మూలన, మద్యం షాపుల సమయాల మార్పు అన్నారు.... గత పది సంవత్సరాలుగా గ్రామాలలో సామాజిక రుగ్మతగా మారిన అధికమద్యం సేవనాన్ని తగ్గించి, కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్న ప్రయత్నమే ఇది అని అన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపుమేరకు ఈరోజు మునుగోడు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ కార్యాలయానికి చేరుకుని మునుగోడు%జ% నియోజకవర్గం లో వైన్ షాప్ టెండర్లు వేసే వారికి గమనిక అంటూ కొన్ని అంశాలతో కూడిన వినతి పత్రాన్ని ఎక్సైజ్ సూపరిండెంట్ కు అందించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి....- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....





**మెదక్, అక్టోబర్ 13(అక్షర కలం):-**

ప్రజల అర్జీలు, వినతులు, సమస్యలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కల్పించే కార్యక్రమమే" ప్రజావాణి "అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఈ రోజు 58 ప్రజావాణిలో వినతులు స్వీకరించారు.భూ సమస్యల కోసం 24,పెన్షన్ కోసం 10,ఇందిరమ్మ ఇండ్లు కోసం 6, ఇతర 18 మొత్తం 58 వచ్చాయన్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ అర్జీలు సమర్పించరూ. ప్రజా సమస్యలకు తక్షణ స్పందన, వేగవంతమైన పరిష్కారం అందించడం ఈ వేదిక యొక్క ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ అన్నారు. అధికారులు ప్రజావాణి ద్వారా అందిన ప్రతి అర్జీపై సమగ్ర పరిశీలన చేసి, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించరూ. ప్రజల అభ్యర్థనలను గౌరవిస్తూ, పారదర్శకతతో, సమయపాలనతో సేవలందించాలని తెలిపారు.ప్రజావాణి వేదిక ద్వారా ఇప్పటివరకు చాలా సమస్యలు పరిష్కారమయ్యాయనీ ,ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సమన్వయాన్ని బలపరచడంలో ఈ కార్యక్రమం ముఖ్యపాత్ర పోషిస్తోందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ట్రైనీ ఆర్ డి ఓ.మెహమ్మద్.అహ్మద్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన తహసిల్దార్.

**అక్షర కలం,కొండమల్లేపల్లి.**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆదివారం కురిసిన భారీ వర్షాలకు కొన్ని ప్రాంతాలు వరదలమయం అయ్యాయి. ఆ ప్రాంతాలను కొండమల్లేపల్లి తాసిల్దార్ మరియు ఎంపీడీవో ఇరిగేషన్ ఆఫీసర్స్ సందర్శించారు.



# సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సందర్శించారు.





**అక్షర కలం /ప్రతినిధి :**

ఈ నెల 7 వ తేదీన పాఠశాలలో అనుమానాస్పదంగా మృతి చెందిన విద్యార్థి వివేక్ ఘటన పై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ లో వంటగదిని పరిశీలించి మీడియాతో మాట్లాడారు. విద్యార్థి వివేక్ మృతి చాలా బాధాకరమని, విద్యార్థి మృతి పై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిపి, కలెక్టర్ ను ఆదేశించడం జరిగిందన్నారు. ఎంక్వైరీ ఆఫీసర్ గా ఈడిఎస్సి కార్పొరేషన్ విజయ్ భాస్కర్ ను నియమిస్తామని కలెక్టర్ చెప్పారని వెల్లడించారు. విద్యార్థి మృతి పై హుస్నాబాద్ ఏసిపి ఇచ్చే రిపోర్ట్, పోస్టుమార్టం రిపోర్ట్, ఎంక్వయిరీ ఆఫీసర్ విజయభాస్కర్ ఇచ్చే రిపోర్ట్ ల ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. 12 మంది సహచర విద్యార్థులు, ఉపాధ్యాయున్ని కూడా విచారణ చేశామన్నారు. విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరిపి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.జాతీయ మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు, రాష్ట్ర సాంస్కృతిక చైర్మన్ ఎలుక దేవయ్య, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరె కిశోర్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు, మీడియా సెల్ ఇంచార్జ్ జాల శ్రీనివాస్, అక్కన్నపేట మండలం నాయకులు గిరిమల్ల గిరి ప్రసాద్ మాషం కొమురయ్య, సుంకె రమేష్, గుమ్మడి సాయి శ్రీరామ్ తదితర కుల బంధువులు పాల్గొన్నారు.

# కోల్మంతలపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలో బ్రిడ్జ్ నిర్మించాలి. నెల్లికంటి గోపి.

**అక్షర కలం,కొండమల్లేపల్లి.**

కొండమల్లేపల్లి మండల పరిధిలో గత కొన్ని రోజులుగా పడుతున్న వర్షాలకు కోల్ముతల్పహాడ్ గ్రామపంచాయతీ రామ్ గుండ్ల తండా మంత్రి తండ కు రాకపోకలు నిలిచిపోయాయి. అతి భారీ వర్షాలు పడ్డప్పుడల్లా కోల్ముతల్పహాడ్ మంత్రి తండా గ్రామం నుంచి వచ్చే రోడ్డు నీళ్లతో నిండిపోయి ఉప్పొంగడంతో రాకపోకలు ఇబ్బందికరంగా మారుతున్నాయి కావున తక్షణమే పై అధికారులు దీనిపై చర్యలు తీసుకొని బ్రిడ్జ్ నిర్మించాలని నెల్లికంటి గోపి కోరారు.



# సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి....

**– మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు...**

**మెదక్, అక్టోబర్ 13 (అక్షర కలం ):-**



ప్రజలు సైబర్ నేరల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని జిల్లా పోలీస్ అధికారి డి.వి. శ్రీనివాసరావు తెలియచేశారు. ఇటీవల జరుగుతున్న నేరలను గురించి ప్రస్తావిస్తూ, లోన్ యాప్ మోసాలు, జాబ్ ఫ్రాడ్స్, ఏపీకె ఫైల్స్ ద్వారా డేటా దొంగతనం, అలాగే బిట్‌కాయిన్ / క్రిప్టో కరెన్సీ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు.

**– లోన్ యాప్ మోసాలు....**

తక్కువ వడ్డీతో వెంటనే లోన్ ఇస్తామని చెప్పి కొన్ని యాప్‌లు ప్రజల మొబైల్ ఫోన్‌లో వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి తరువాత డబ్బులు వసూలు చేయడమే కాకుండా, ఫోటోలు, కాంటాక్ట్‌లు ఉపయోగించి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. గూగుల్ ప్లే స్టోర్ లేదా అధికారిక వెబ్‌సైట్‌ల ద్వారా మాత్రమే యాప్‌లను డౌన్‌లోడ్ చేయాలని సూచించారు.

**జాబ్ ఫ్రాడ్స్:**

ఉద్యోగం ఇస్తామనే నెపంతో కొంతమంది మోసగాళ్లు సోషల్ మీడియా, వాట్సాప్, టెలిగ్రామ్ ద్వారా డబ్బులు అడిగి మోసం చేస్తున్నారు. ఏ విధమైన ఫీజులు ముందుగా చెల్లించవద్దని, ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన సంస్థల అధికారిక వెబ్‌సైట్‌లలో మాత్రమే అప్లై చేయాలని ప్రజలకు సూచించారు. ఏపీకె ఫైల్స్ మోసంతెలియని లింకుల ద్వారా ఏపీకె ఫైల్ ఇన్‌స్టాల్ చేయడం ద్వారా ఫోన్‌లోని ఫోటోలు, బ్యాంక్ వివరాలు, ఓటీపీ లు హ్యాకర్లకు చేరే ప్రమాదం ఉందని చెప్పారు. తెలియని వ్యక్తుల లింకులు క్లిక్ చేయవద్దని హెచ్చరించారు.

**బిట్‌కాయిన్ / క్రిప్టో మోసాలు:**

తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పి అనధికారిక వెబ్‌సైట్‌లలో ఇన్వెస్ట్ చేయమని ఆకర్షించే మోసగాళ్లను నమ్మరాదని సూచించారు. ఇటువంటి ఇన్వెస్ట్‌మెంట్స్ చట్టబద్ధమైనవి కావని, ప్రజలు ఆర్థిక నష్టాలు చవిచూడకుండా జాగ్రత్తపడాలని తెలిపారు. సైబర్ మోసాలకు గురైనవారు వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 నంబర్‌కి కాల్ చేయవచ్చు లేదావెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయవచ్చు. గోల్డెన్ అవర్స్ లో పిర్యాదు చేసినట్లయితే మీ డబ్బులను వేరే ఖాతాలోకి వెళ్లకుండా ఫ్రీజ్ చేయడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రజలు సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తగా ఉండాలని, మెసేజ్‌లు, కాల్స్ నమ్మవద్దని తెలియని లింక్ లను క్లిక్ చేయవద్దు అని విజ్ఞప్తి చేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.



**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13.**

మరికల్ మండల కేంద్రంలోని జిన్నారం గ్రామంలో ఇటీవల బుక్కలి సాయిలు వయస్సు 32 గుండెపోటుతో మరణించారు. వీరికి ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. ఈ మరణ వార్త గ్రామ ప్రజలను కలిచి వేసింది నిరుపేద కుటుంబం కావడం ప్రజల మనస్సు ను కలిచివేయడం జరిగింది. మృతుని కుటుంబానికి గ్రామ ప్రజల తరఫునుండి ఆర్థిక సహాయం చేయడానికి యువకులు పెద్దలు ముందుకు వచ్చారు. గ్రామ ప్రజల తరఫునుండి రూ 51,111 రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల తరఫునుండి 14 వేల రూపాయలు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. మరికల్ మండల మాజీ ఎంపీపీ శ్రీ కళ రాజ వర్ధన్ రెడ్డి, మృతుని కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ విధంగా వారి కుటుంబానికి 75 వేల 111, రూపాయలు ఆర్థిక సాయం అందివ్వడం జరిగింది. ఈ ఆర్థిక సాయం అందించే కార్యక్రమంలో జిన్నారం గ్రామం పెద్దలు, స్త్రీలు యువకులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం 20వ వార్షికోత్సవం

**– సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**నారాయణపేట, అక్టోబర్ 13 అక్షర కలం :**

నారాయణ పేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో సమాచార హక్కు చట్టం -2005 , 20వ వార్షికోత్సవం సందర్భంగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు పంతిగి చిన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని, మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం -2005 ,అక్టోబర్ 12న అమలు లోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నము. రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని అధికారికంగా నిర్వహించాలని చెప్పినప్పటికీ కూడా వివిధ జిల్లాలో నిర్లక్ష్యం చేస్తూ,ఆర్టీఐ గురించి అవగాహన కల్పించలేకపోతున్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించకుండా, అవినీతిని నిర్మూలించకుండా పోయిందని అన్నారు. ఈ సమావేశంలో లీగల్ అడ్వైజర్ లక్ష్మీనారాయణ,జిల్లా ఇంచార్జ్ ఎడ్ల కుర్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా సభ్యులు గజలప్ప, జిల్లా సలహాదారు జిందప్ప,నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జ్ గణేష్, అసెంబ్లీ సభ్యులు సంధ కృష్ణ, మాణిక్యాల రమేష్, మండల అధ్యక్షులు వెంకటయ్య, బ్రహ్మయ్య,మురళి, రాము,రవి నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రతి నెల 100 కు పైగా ఫోన్స్ రికవరీ చేస్తున్న జిల్లా పోలీస్





**ఈ సంవత్సరం రూ. 7 కోట్ల 15 లక్షల విలువైన 842 ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అందించాము**

**– ఈరోజు 102 మొబైల్ ఫోన్లను బాధితులకు అందించాము.**

**– మొబైల్ కేంద్రంగా సైబర్ మోసాలు జరుగుతున్నాయి, ఫోన్ వినియోగించడంలో జాగ్రత్తలు పాటించాలి.**

**– అధిక వడ్డీలు వస్తాయని ఆశకు పోయి అసలు పోగొట్టుకోవద్దు.**

**– తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం అంటే ఎవరిని నమ్మకండి.**

**....కె.నరసింహ ఐపీఎస్, ఎస్పి**

**సూర్యాపేట, అక్టోబర్13, అక్షర కలం :**

సోమవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న 102 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారి చేతుల మీదుగా సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు (భాదితులకు) అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.... ఈ సంవత్సరం 6వ దఫా మొబైల్ రికవరీ చేసి బాధితులకు అందించాము సుమారుగా 7.15 కోట్ల విలువైన ఎనిమిది వందల నలభై రెండు మొబైల్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగినది. ఈరోజు 102 మొబైల్స్ బాధితులకు అందించామంటే దీని వెనుక జిల్లా పోలీసు చాలా కృషి చేసినది, పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న సైబర్ వారియర్స్ నిరంతర శ్రమ ఫలితంగానే ఈ 102 మొబైల్ ఈరోజు బాధితులు అందించగలిగాము అన్నారు వీటిని వివిధ రాష్ట్రాల నుంచి తెప్పించాము అని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నాము అన్నారు, మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతున్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డి ఓ టీ (డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్) సి ఇ ఐ ఆ ర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈపోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని ఎస్పీ గారు వివరించారు. పోలీసు ప్రజల ఆస్తుల రక్షణలో అనుక్షణం ప్రజల పక్షాన పని చేస్తుంది, మన కోసం పోలీసు ఉన్నారని భావన కలిగి వారి కృషిని గుర్తించాలి అని అన్నారు, ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి ఇ ఐ ఆ ర్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలి, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు, వినియోగదారులు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. పోలీసు శాఖ కృత నిచ్చయంతో పని చేసి ఈరోజు పెద్దమొత్తంలో ఫోన్స్ రికవరీ చేసి ఇక్కడ భాదితులకు అందించడం జరిగినది అన్నారు.

**అత్యాశకు పోవద్దు, అధిక వడ్డీలు వస్తాయని అసలు పోగొట్టుకోవద్దు.**

ప్రస్తుత సమాజంలో మనం చాలా సందర్భాలలో అధిక వడ్డీలు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిన సందర్భాలు చూస్తున్నామని, ప్రజలు అత్యాసకు పోయి సైబర్ మోసాల బారిన పడోద్దు తక్కువ వడ్డీకి లోన్స్ ఉన్నాయి, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చు, బహుమతులు వచ్చాయి అంటే నమ్మి అపరిచితులకు డబ్బులు పంపవద్దు, వ్యక్తిగత వివరాలు చెప్పవద్దు, మీ పిల్లలు డ్రగ్స్, అమ్మాయిల రవాణా లాంటి కేసుల్లో చిక్కుకున్నారు డిజిటల్ అరెస్ట్ చేస్తాం అని సిబిఐ , సి ఐ డి లాంటి దర్యాప్తు సంస్తల పేర్లు చెప్పి డబ్బులు కడితే కేసు నుండి తప్పిస్తాము అంటారు ఇది నమ్మవద్దు డిజిటల్ అరెస్ట్ అబద్ధం అన్నారు.

## ప్రతి పౌరుడు యూనిఫాం లేని పోలీస్

పోలీసు మీకోసం ఉన్నారు, ప్రజా భద్రతలో అనుక్షణం కృషి చేస్తున్నాము, మీ ప్రాంతాల్లో జరుగుతున్న అశాంఘిక చర్యలు, అక్రమ రవాణా పై పోలీసుకు సమాచారం ఇవ్వాలి, సమాజంలో జరుగుతున్న అసాంఘిక చర్యలు, అక్రమాలు, అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రశ్నించే ప్రతిఒక్కరు యూనిఫాం లేని పోలీసు, వీటిపై మాకు సమాచారం ఇవ్వండి మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం అన్నారు, ప్రజలు పోలీసులకు మిత్రులుగా ఉంటూ నేరాల నివారణలో భాగస్వామ్యం కావాలి అన్నారు. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరూ సైబర్ వారియర్స్, డ్రగ్స్ నిర్మూల వారియర్స్ లాగా ఉండాలి వీటిపై సమాచారం ఇస్తే మీరు పోలిసుతో భాగస్వామ్యం అయినట్లే, సైబర్ మోసాల గురించి చుట్టుపక్కల వారికి అవగాహన కలిగించాలి.పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలిపిన మొబైల్స్ పొందిన బాధితులు.. పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు జిల్లా ఎస్పీ గారికి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను సి ఇ ఐ ఆ ర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినం దించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఐ టీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటి కోర్ సిబ్బంది, మొబైల్ పోగొట్టుకున్న బాధితులు ఉన్నారు.

# జీవిత బీమా సౌకర్యాన్ని కలిగి ఉండాలి



## జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాటి

**నల్లగొండ అక్టోబర్ 13 అక్షర కలం ప్రతినిధి :**

సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా జిల్లా అధికారులతో ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా ఇటీవల కాలంలో స్వల్పకాలిక కార్మికుల సంఖ్య పెరిగిపోతున్నదని, ప్రత్యేకించి అమెజాన్, జొమాటో, ఫ్లిప్ కార్ట్ ,తదితర సంస్థలలో వాహనాల పై పనిచేసేవారు, డెలివరీ చేసేవారు అలాగే డ్రైవర్లు, కార్మికులు వీరందరూ ప్రమాదవశాత్తు మరణించినా లేదా అంగవైకల్యం పొందినా బీమా సౌకర్యాన్ని పొందేందుకు ఆస్కారం ఉందన్నారు. ఇందుకుగాను 20 /- రూపాయల ప్రీమియం చెల్లిస్తే సరిపోతుందని, మరణిస్తే రెండు లక్షల రూపాయలు, అంగవైకల్యం కలిగితే లక్ష రూపాయల జీవిత బీమా అందుతుందన్నారు . ఈ విషయంపై జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆదేశించారు . ఇవే కాకుండా ఇంకా అనేక రకాల బీమా పథకాలు ఉన్నాయని ,బ్యాంకర్లు సైతం దీనికి పూర్తి సహకారం అందించాలని చెప్పారు .ఆయా మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే స్వల్పకాలిక కార్మికులందరికీ ప్రమాద బీమా వర్తింపజేసేందుకు శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. 20/- రూపాయల ప్రీమియం తో పాటు, ఆధార్ ,మొబైల్ నెంబర్ వంటివి ఇవ్వాలని, 18 నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారందరికీ బీమా చేసుకోవచ్చని ఆమె తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి ,గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955